



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 308 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 14 జూలై 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 308 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 14 JULY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ఈనెల 26న సింగపూర్‌కి ఏపీ సీఎం చంద్రబాబు

- సింగపూర్ పర్యటనకు వెళుతున్న సీఎం చంద్రబాబు
- ఈ నెల 26 నుంచి 30 వరకు సింగపూర్ పర్యటన
- చంద్రబాబుతో పాటు వెళ్లనున్న మంత్రులు లోకేశ్, భరత్, నారాయణ, అధికారులు
- పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన అజెండా



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 30 వరకు ఆయన పర్యటన సాగనుంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన ఈ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ పర్యటన లో చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, నారాయణ, ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు.సింగపూర్ పర్యటనలో చంద్రబాబు బృందం అక్కడి ప్రభుత్వ పెద్దలతో మరియు వివిధ వ్యాపార సంస్థల వివరాలు 2లో..

## విలక్షణ నటుడికి కన్నీటి వీడ్కోలు





ముగిసిన కోటా శ్రీనివాసరావు అంత్యక్రియలు

కోటకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన పెద్ద మనవడు శ్రీనివాస్

- కోట శ్రీనివాసరావు ఇకలేరు - తెలుగు సినిమాకు తీరని లోటు
- రాజకీయాల్లోనూ కోట 'విభిన్న' పాత్ర
- ప్రముఖుల నుండి సంతాప సందేశాలు
- చివరి వీడ్కోలు - అభిమానుల రోదనలు

కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, జూలై 13: తెలుగు చిత్రసీమను తన విలక్షణ నటనతో నాలుగు దశాబ్దాలపాటు శాసించిన ప్రముఖ నటుడు, మాజీ ఎమ్మెల్యే కోట శ్రీనివాసరావు (82) ఆదివారం ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఉదయం 4 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో సినీ, రాజకీయ, సాంస్కృతిక వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది.చిత్రరంగంలో అద్భుతమైన ప్రయాణం:1942 జూలై 10న కృష్ణా జిల్లా కంకిపాడులో జన్మించిన కోట, 1978లో ప్రాణం ఖరీదు చిత్రంతో తెలుగు సినీ రంగంలో అడుగుపెట్టారు. తన వైవిధ్యభరితమైన నటనతో 750కి పైగా సినిమాల్లో నటించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. విలన్‌గా, కామెడీ నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనదైన శైలిలో నటించి తెలుగు సినిమాకు కొత్త మెరుగులు అద్దారు. ఆయనకు పద్మశ్రీతో పాటు అనేక పురస్కారాలు లభించాయి.కోట శ్రీనివాసరావు కేవలం కళారంగానికే పరిమితమవకుండా, 1999లో ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసేవకు పాటుపడ్డారు. ప్రజాపక్ష రాజకీయాల్లోనూ ఆయన గొప్ప స్పష్టత, నిబద్ధత చూపారు.కోట మృతిపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు:సీఎం రేవంత్ రెడ్డి: "తెలుగు ప్రజల గుండెల్లో కోటా గారు చిరస్థాయిగా నిలిచిపోతారు. ఆయన పోషించిన పాత్రలు అనంతమైనవి."

సీఎం చంద్రబాబు నాయుడు: "తెలుగు చిత్ర పరిశ్రమకు కోట గారి మరణం తీరని లోటు. ఆయన నటనా కృషి చిరస్మరణీయమైనది."వైఎస్ జగన్ మోహన్ రెడ్డి: "కోట గారికి పద్మశ్రీతో పాటు అనేక పురస్కారాలు లభించాయి.





ఆయన నటన మనసుల్లో నిలిచిపోయే ముద్ర వేశాయి."పార్థివ దేహాన్ని సందర్శించిన సినీ ప్రముఖులు బ్రహ్మానందం, రాజేంద్రప్రసాద్, మురళీమోహన్, తనికెళ్ల భరణి, రావు రమేశ్ తదితరులు ఆయనకు నివాళులు అర్పించారు. కోట గారి మృతితో సినీ అభిమానులు, కళాభిమానులు కన్నీరు మున్నీరవుతున్నారు.కోట జీవితం %-% నటనకు అర్థం చెప్పిన పాఠంవినయంతో కూడిన వ్యక్తిత్వం, ఆలోచనాత్మక నటన, స్పష్టమైన వ్యక్తిత్వంతో కోట శ్రీనివాసరావు గారు తెలుగు సినిమాకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఆయన లేని లోటు పూడ్చలేనిది. పెన్ పవర్ బృందం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నది.

## నీటి కోసం ఎదురుచూస్తున్న వారిపై కాల్పులు.. గాజాలో 19 మంది మృతి



పెన్ పవర్ డెస్క్:డెయిర్ అల్ బలా: గాజాలోని సామన్య పౌరులపై ఇజ్రాయెల్ దాడులు పాశవికంగా కొనసాగుతు న్నాయి. తాగునీటి కోసం ఓ ప్రాంతంలో గుమిగూడిన జనంపై ఆదివారం జరిపిన దాడిలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ మేరకు అక్కడి ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. తాజా మరణాలతో ఇప్పటి వరకు మృతి చెందిన వివరాలు 2లో..

## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు



పెన్ పవర్ డెస్క్: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేశారు. 2025–2030 మధ్య కాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల కల్పన హామీ దాదాపు పూర్తయిందన్నారు. వివరాలు 2లో..

## స్పేస్ పాలసీ ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

- ఐదేళ్ల కాలవ్యవధితో ఏపీ అంతరిక్ష విధానం
- స్పేస్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆదేశాలు
- దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ఐదేళ్ల కాలానికి వర్తించే కొత్త అంతరిక్ష విధానాన్ని (స్పేస్ పాలసీ) ప్రకటించింది. ఈ విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్ర స్పేస్ సిటీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.ఈ స్పేస్ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడం వంటి లక్ష్యాలను ప్రభుత్వం పెట్టుకుంది. దేశీయ, అంతర్జాతీయ సంస్థలను ఈ ప్రాజెక్టులలో భాగస్వామ్యులుగా చేసుకోవాలని సూచించింది.స్పేస్ సిటీ కార్పొరేషన్ అంతరిక్ష ప్రాజెక్టుల అమలుకు సహాయం చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ స్పేస్ సిటీలు సత్యసాయి మరియు తిరుపతి జిల్లాల్లో ఏర్పాటు చేయబడతాయి. భూ కేటాయింపులు మరియు దరఖాస్తుల పరిశీలన వంటి ప్రక్రియలు ఒక కమిటీ ద్వారా అనుమతులు పొందుతాయని ప్రభుత్వం తెలియజేసింది. వివరాలు 2లో..

## తిరుమలలో జీయంగార్ల చాతుర్మాస దీక్ష సంకల్పం



పెన్ పవర్ డెస్క్:తిరుమల శ్రీవారి ఆలయంలో పెద్దజీయంగార్లు చాతుర్మాస దీక్షను ఆదివారం(జూలై13) ప్రారంభించారు. ఆనవాయితీ ప్రకారం.. ఈ దీక్ష ప్రారంభానికి ముందు శ్రీ వరాహస్వా మివారి ఆలయాన్ని, స్వామి పుష్కరిణిని సందర్శించారు. ఆ తరువాత మంగళవా యిద్యాలతో శ్రీవారి ఆలయానికి విచ్చేసి, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధిక రులు వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనం అనంతరం పెద్దజీయర్ మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దీక్షా సంకల్పాన్ని చేపట్టారు. శ్రీ వైష్ణవ సంప్రదాయకర్త శ్రీరామానుజాచార్యుల పారంపర్యంలో చాతుర్మాస దీక్ష విశేషమైంది. వివరాలు 2లో..


## కేరళ సిఎంకు బెదిరింపులు..పినరయి విజయన్ ఇంట్లో బాంబు పెట్టామని మేసేజ్



పెన్ పవర్ డెస్క్:తిరువనంతపురం: కేరళ సీఎం ఇంట్లో బాంబు పెట్టామని ఆదివారం (జూలై13) బెదిరింపులు వచ్చాయి. కేరళ సీఎం పినరయి విజయన్ అధికారిక నివాసం క్లిఫ్ హౌస్ కు బాంబు పెట్టామని తుపానూర్ పోలీస్ స్టేషన్ కు ఈమెయిల్ ద్వారా బెదిరింపు మేసేజ్ వచ్చింది. అది ఎవరి ద్వారా వచ్చిందో ఇంకా గుర్తించలేదని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. క్లిఫ్ హౌస్ దగ్గర బాంబు పేలుళ్లు జరగబోతున్నాం అని పోలీసులకు మేసేజ్ పంపించారు గుర్తుతెలియని వ్యక్తులు. వివరాలు 2లో..

## మా అణ్వాయుధ కార్యక్రమం శాంతియుత ప్రయోజనాల కోసమే

### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



- ఇటీవల ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్
- ఆ సమయంలో అణు ఉద్రిక్తతలు ఏర్పడ్డాయని వార్తలు
- వివరణ ఇచ్చిన పాక్ ప్రధాని

పెన్ పవర్ డెస్క్:భారత్ ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో అణు ఉద్రిక్తతలు ఏర్పడ్డాయని, పాకిస్థాన్ అణుదాడికి సిద్ధమైందని వచ్చిన కథనాలను ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తోసిపుచ్చారు. పాకిస్థాన్ అణ్వాయుధ కార్యక్రమం శాంతియుత ప్రయోజనాల కోసం, ఆత్మరక్షణ కోసమే తప్ప, ఇతరులపై దాడుల కోసం కాదని ఆయన స్పష్టం చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య వివరాలు 2లో..

## వైసీపీ నాయకుల్లో ఒక మహానటి ఉంది

- కృష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ వివాదంపై మంత్రి కొల్లు రవీంద్ర ప్రెస్ మీట్
- వైసీపీ నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు
- అడ్డంగా బుక్ అయిపోయారని వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మంగళగిరిలోని టీడీపీ జాతీ య కార్యాలయంలో ఆదివారం నిర్వహిం చిన మీడియా సమావేశంలో వైసీపీ నాయకులపై తీవ్ర ఆరోపణలు చేశారు. వైసీపీ నాయకత్వం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వివరాలు 2లో..

## కోట ఒకే సీన్ లో రెండు రకాలుగా నటించగలరు

- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కోట
- ఆదివారం తెల్లవారుజామున కన్నుమూత
- కోట భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్: తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన కోట శ్రీనివాసరావు (83) ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జూబ్లీహిల్స్‌లోని కోట నివాసానికి వెళ్లి ఆయన వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఫీడ్ బ్యాక్ కోసం

వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లాల పర్యటనలకు కొద్దిరోజులు విరామం ఇచ్చి నేతలతో సమావేశం అవ్వాలని కోరుతున్నారు. నేతలతో సమావేశమై ముందు గత ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను పూర్తి స్థాయి విశ్లేషించడానికి సమయం వెచ్చించాలని నేతలు సయితం కోరుతున్నారు. గత ఐదేళ్ల పాటు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలు, తీసుకున్న నిర్ణయాలు వంటి వాటిపై గ్రౌండ్ లెవెల్ లో ఏం జరుగుతుందన్న దానిపై నేతల నుంచి విడివిడిగా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని కోరుతున్నారు. సమావేశాల్లో తాను చెప్పడమే కాకుండా, తాను చెప్పింది విని నేతలు వెళ్లే పనికి స్వస్తి చెప్పి వారికి మైకు ఇచ్చి మాట్లాడించగలిగితే చాలా వరకూ సమస్యలు పరిష్కారమవుతాయని సూచిస్తున్నారు.

**పర్యటనలను సక్సెస్ అవుతున్నాయంటే?**

జగన్ జిల్లాల పర్యటనలు సక్సెస్ అవుతున్నాయంటే అందుకు నేతలు, కార్యకర్తలు కారణం. ఎందుకంటే ఆంక్షలు పెట్టినా నేతలు, కార్యకర్తలు భయపడకుండా రోడ్డుపైకి వస్తున్నారంటున్నారు. అంత ఉత్సాహంతో పనిచేస్తున్న కార్యకర్తలు, నేతలు ఈసారి ఎన్నికలలో ఇచ్చే హామీలతో పాటు అధికారంలోకి వస్తే ఏం చేయాలన్న దానిపై జగన్ నుంచి క్లారిటీ వస్తే మరింత పార్టీకి హైప్ వస్తుందని చెబుతున్నారు. వాలంటీర్ల వ్యవస్థను జగన్ తీసుకు వచ్చి తప్పు చేశానని ఇంత వరకూ ఆయన అనలేదు. పైగా వాలంటీర్లను తొలగించడం అన్యాయమంటూ జగన్ అధికార టీడీపీ పై విమర్శలు చేస్తుండటంతో మళ్లీ అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను తిరిగి తెస్తారా? అన్న అనుమానం కార్యకర్తల్లో ఉంది.

**ఎమ్మెల్యేలకు గౌరవం...**

వాలంటీర్లు తిరిగి వస్తే తాము పార్టీ కోసం కష్టపడినా ప్రయోజనం ఏముంటుందని పలువురు అప్పుడే ప్రశ్నిస్తున్నారు. అలాగే కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా ఎమ్మెల్యేలను కూడా ప్రజల్లో భాగస్వామ్యులను చేయగలిగేలా జగన్ పనితీరు ఉండాలని వైసీపీ నేతలు కోరుకుంటున్నారు. తమ చేత పంపిణీ చేయిచండంతో పాటు ప్రజలకు తమను దగ్గరకు చేర్చడం వంటి పనులను చేయగలిగితేనే ఈసారి గెలిచినా తగిన గుర్తింపు ఉంటుందని, లేకపోతే 2019 తర్వాత పరిస్థితి తిరిగి పునరావృతమవుతుందని, ఎన్ని లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కి పంపిణీ చేసినా చివరకు ఎన్నికల సమయానికి అది ఏమాత్రం పనిచేయదని కూడా చెబుతున్నారు.

**కార్యకర్తలకు భరోసా...**

కార్యకర్తలకు ఈసారి తాను అధికారంలోకి వస్తే పెద్దపీట వేస్తానని, ప్రాధాన్యత ఇస్తానని జగన్ పదే పదే పలు సమావేశాల్లో చెబుతున్నారు. అంతవరకూ బాగానే ఉంది. అధికారంలోకి రాగానే తాము ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కార్యకర్తలకు ఏం చేయగలరన్న దానిపై కూడా క్లారిటీ ఉండాలని క్యాడర్ అభిప్రాయపడుతుంది. ఎమ్మెల్యేలతో పాటు క్యాడర్ ను కూడా సరిగా చూసుకుంటేనే గెలుపు సాధ్యమవుతుందని, ఈ నాలుగేళ్లు కూడా తాను చెప్పిందే విని వెళ్లాలని కాకుండా, వారి నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుని దాని ప్రకారం ముందుకు వెళితే మంచి ఫలితాలు రాబట్టుకోవచ్చని, ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని క్యాష్ చేసుకోవచ్చని పలువురు సూచిస్తున్నారు. మరి జగన్ నేతల మాట వింటారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## నీటి కోసం ఎదురుచూస్తున్న వారిపై కాల్పులు..

## గాజాలో 19 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

వారి సంఖ్య 58 వేలు దాటిందని తెలిపాయి. ఇజ్రాయెల్ కాల్పుల విరమణ చేపట్టాలని ప్రతిగా తమ వద్ద బందీలుగా ఉన్న ఆ దేశ పౌరుల్ని విడుదల చేయాలన్న నిబంధనతో ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అయితే, ఆ దిశగా పరోగతి సాధించేందుకు మాత్రం వారు ముందుకు రావడం లేదు.గత వారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అమెరికా పర్యటనకు వెళ్లారు. అక్కడ ట్రంప్ యంత్రాంగంతో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో కొత్త వివాదం తెరమీదకి వచ్చింది. గాజా స్ట్రిప్ నుంచి తమ బలగాలను వెనక్కి తీసుకునేందుకు ఇజ్రాయెల్ నిరాకరించింది. దక్షిణ గాజాలో తమ సైన్యాన్ని కొనసాగించాలని భావిస్తోంది. దీనిపై హమాస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తాత్కాలిక కాల్పుల విరమణ ముగిసిన తర్వాత ఇజ్రాయెల్ మళ్లీ యుద్ధాన్ని కొనసాగించాలని చూస్తోందని, అందుకే బలగాల ఉపసంహారణకు అంగీకరించడం లేదని వాదిస్తోంది.మరోవైపు హమాస్ పూర్తిగా లొంగిపోయినప్పుడే యుద్ధానికి ముగింపు పలుకుతామని ఇజ్రాయెల్ తెగేసి చెబుతోంది. కానీ, హమాస్ అందుకు నిరాకరిస్తోంది. తమ వద్ద బందీలుగా ఉన్న 50 మందిలో సగం మంది మాత్రమే బతికి ఉన్నారని చెబుతోంది. ప్రతిగా ఇజ్రాయెల్ యుద్ధాన్ని విరమించుకోవాలని, ఇక్కడి నుంచి తమ బలగాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.

## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు

- మొదటి పేజీ తరువాయి

గడిచిన ఐదేళ్లలో 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా.. దాదాపు 39 లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు నీతీశ్ చెప్పారు. గతంతో పోల్చుకుంటే ఈసారి రెట్టింపు ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. కేవలం ప్రభుత్వ సెక్టార్‌లోనే కాకుండా ప్రైవేటు, ఇతర పారిశ్రామిక రంగాల్లో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు నీతీశ్ పేర్కొన్నారు.

" ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. ప్రైవేటు రంగంలో మరో 39 లక్షల మందికి ఉపాధి కల్పించాం. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల హామీ దాదాపు నెరవేరినట్లే. ఇప్పుడు లక్ష్యాన్ని రెట్టింపు చేస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలిస్తాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాం. ప్రధానంగా పారిశ్రామిక రంగాల్లో యువతకు ఉపాధి చూపిస్తాం" అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. బిహార్‌లో ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశముంది.

## కేరళ సిఎంకు బెదిరింపులు..పినరయి విజయన్ ఇంట్లో బాంబు పెట్టామని మేసేజ్

- మొదటి పేజీ తరువాయి

అప్రమత్తమైన పోలీసులుసెర్చింగ్ నిర్వహించారు. డాగ్ ,బాంబ్ స్క్వాడ్ల తో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈతనిఖీల్లో ఎటువంటి అనుమానాస్పదం వస్తువులు దొరకలేదని పోలీసులు తెలిపారు. సోదాలు జరిగిన సమయంలో సీఎం విజయన్, ఆయన కుటుంబం విదేశాల్లో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కీలక సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల వచ్చిన బాంబు బెదిరింపులకు ఈ బెదిరింపు సంబంధం ఉందా అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది.

## కోట ఒకే సీన్ లో రెండు రకాలుగా నటించగలరు

- మొదటి పేజీ తరువాయి

భౌతికకాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోట శ్రీనివాసరావు నటనా ప్రతిభ, సినీ రంగానికి చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. కోట శ్రీనివాసరావు నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ సినిమాల్లో 750కి పైగా చిత్రాల్లో నటించి, విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనదైన ముద్ర వేశారని వివరించారు. "కోట శ్రీనివాసరావు గారి మృతి తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు. ఆయన విభిన్న పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన కళాత్మక కృషి, నటనా నైపుణ్యం ఎప్పటికీ గుర్తుండిపోతాయి" అని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

"కోట శ్రీనివాసరావుతో నాకు సన్నిహిత అనుబంధం ఉంది. 1999లో నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉన్నప్పుడు కోట బీజేపీ తరఫున ఎమ్మెల్యే అయ్యారు. పదవీకాలంలో ప్రజాసేవకు పాటుపడ్డారు. కోట నటనాపరంగా ఎంతో ప్రతిభావంతుడు. ఒకే సీన్ లో ఏడిపించగలరు, భయపెట్టగలరు... ఆ సామర్థ్యం కోట సొంతం. పద్మశ్రీ, 7 నంది అవార్డులతో సహా ఎన్నో పురస్కారాలు అందుకున్నారు" అని చంద్రబాబు వివరించారు.

కోట మృతిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సినీ ప్రముఖులు చిరంజీవి, పవన్ కల్యాణ్, ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. కోట శ్రీనివాసరావు సినీ, రాజకీయ రంగాల్లో చేసిన సేవలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు కొనియాడారు.

# ప్లాట్‌ఫామ్ ఆర్థిక వ్యవస్థపై ఐఎల్ఓ దీర్ఘకాలిక చర్చ

*గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ కార్మికులకు కట్టుబడి ఉండే ప్రపంచ ప్రమాణాలను రూపొందించాలనే ఐఎల్ఓ ప్రతిపాదన కార్మిక హక్కులకు ఒక మలుపును సూచిస్తుంది*

*భారతదేశం గిగ్ కార్మికుల కోసం సామాజిక భద్రతా చర్యలను అమలు చేస్తున్నందున, ఐఎల్ఓ ప్రతిపాదన నియంత్రణ విధానాన్ని రూపొందించడంలో ఒక సూచన బిందువుగా ఉపయోగపడుతుంది*




**ఐఎల్ఓ 13వ అంతర్జాతీయ కార్మిక సదస్సు:**

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) జూన్ 2–13, 2025 వరకు జరిగిన 13వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ముగించింది, ప్రతి సంవత్సరం, 187 సభ్య దేశాల నుండి ప్రభుత్వం, యజమాని మరియు కార్మికుల ప్రతినిధులు అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను రూపొందించడానికి మరియు ఐఎల్ఓ విస్తృత విధాన దిశలను నిర్వచించడానికి ఐఎల్సి వద్ద సమావేశమవుతారు.

ఈ సమావేశం ముఖ్యాంశాలలో ఒకటి "ప్లాట్‌ఫామ్ ఎకానమీలో డీసెంట్ వర్క్" పై చర్చ, ఇది ఎజెండాలో ఐదవ అంశంగా కనిపించింది. ఇది ఈ అంశంపై మొదటి ప్రామాణిక సెట్టింగ్ చర్చగా గుర్తించబడింది. ఐఎల్ఓ పాలకమండలి మొదట ఈ ఎజెండా అంశాన్ని 2021లో ప్రతిపాదించింది, దీనిలో 113వ ఐఎల్సి (2025)లో మొదటి సెషన్‌తో డబుల్ చర్చా విధానాన్ని అవలంబించారు, రెండవది 2026లో 114వ ఐఎల్సి కి షెడ్యూల్ చేయబడింది.

**ప్రామాణిక ప్రమాణాల దిశగా కీలక పురోగతి:**

11వ ఐఎల్సి యొక్క ప్రధాన పురోగతి ఏమిటంటే, ప్లాట్‌ఫామ్ ఆర్థిక వ్యవస్థ కోసం ప్రత్యేకంగా బైండింగ్ ప్రపంచ కార్మిక ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి ఏకాభిప్రాయం. ఈ చర్చలు సాధ్యమయ్యే ప్రమాణాల రకాలు మరియు పరిధిని వివరించే ఐఎల్ఓ నివేదికలో ఆధారపడి ఉన్నాయి. ప్లాట్‌ఫామ్ కార్మికులు మరియు డిజిటల్ కార్మిక వేదికలు రెండింటినీ ఎలా నిర్వచించాలనే క్లిష్టమైన సమస్యను పరిష్కరించాయి. సిఫార్సుతో అనుబంధంగా కొత్త సమావేశాన్ని స్వీకరించడానికి, రెండవ చర్చ కోసం ఈ అంశం 14వ ఐఎల్సి కి తిరిగి వస్తుందని అధికారికంగా అంగీకరించబడింది.

ఐఎల్ఓ యొక్క ప్రతిపాదిత సమావేశం మరియు సిఫార్సు వేగంగా విస్తరిస్తున్న గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ ఆర్థిక వ్యవస్థను నియంత్రించే దిశగా ఒక ప్రధాన అడుగును సూచిస్తుంది. ప్రస్తుతం, డిజిటల్ ప్లాట్‌ఫామ్ కార్మికులకు అంతర్జాతీయంగా ఆమోదించబడిన నిర్వచనం లేదు, లేదా వారి పని పరిస్థితులను ప్రత్యేకంగా పరిష్కరించే ఈ బైండింగ్ పరస్పర కార్మిక ప్రమాణాలు కూడా లేవు. ప్లాట్‌ఫామ్ కార్మికులు తరచుగా మంచి పని లోటులను ఎదుర్కొంటారు, వాటిలో సామాజిక భద్రత లేకపోవడం, ఆదాయ అస్థిరత మరియు ప్రాథమిక కార్మికుల హక్కులకు పరిమిత ప్రాప్యత ఉన్నాయి. ఇది ఎక్కువగా స్వయం ఉపాధి పొందిన వారిగా వారి తప్పు వర్గీకరణ కారణంగా ఉంది, ఇది వారిని జాతీయ కార్మిక రక్షణల నుండి మినహాయించింది. ఈ సవాళ్లకు అతీతంగా, ప్లాట్‌ఫామ్ కార్మికులు అల్గోరిథమిక్ నిర్వహణ, స్వచ్ఛంద ఖాతా నిష్క్రియాలలో అపారదర్శక డేటా పద్ధతులు మరియు వివాదాలలో పరిమిత సహాయానికి కూడా లోబడి ఉంటారు.

ప్రతిపాదిత అంతర్జాతీయ ప్రమాణాలు డిజిటల్ లేబర్ ప్లాట్‌ఫామ్‌లు, ప్లాట్‌ఫామ్ కార్మికులు, మధ్యవర్తులు మరియు వేతనం వంటి పదాల యొక్క ప్రపంచవ్యాప్తంగా అంగీకరించబడిన నిర్వచనాలను ప్రవేశపెట్టడం ద్వారా ఈ అంతరాలను సమగ్రంగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ ప్రమాణాలను ఆమోదించినట్లయితే, సభ్య దేశాలు కార్మికులకు పనిలో ప్రాథమిక హక్కులను ప్లాట్‌ఫామ్ చేయడానికి హామీ ఇవ్వాలి, వాటిలో సంఘం స్వేచ్ఛ, బలవంతపు మరియు బాల కార్మికుల నుండి రక్షణ, వివక్షత లేనిది మరియు వృత్తిపరమైన భద్రత మరియు ఆరోగ్యం ఉన్నాయి.

ప్లాట్‌ఫామ్ కార్మికుల తప్పుడు వర్గీకరణను నివారించడానికి సరైన ఉపాధి వర్గీకరణ సమస్యను కూడా ఇది పరిష్కరిస్తుంది. ఇది అన్ని ప్లాట్‌ఫామ్ కార్మికులకు సామాజిక భద్రతా రక్షణలు మరియు అల్గోరిథమిక్ పారదర్శకత, డేటా గోప్యత, ఖాతా నిష్క్రియం మరియు ఆటోమేటెడ్ వ్యవస్థల ఉపయోగం వంటి కీలకమైన సమస్యలకు సంబంధించిన అంచనాలను కూడా కలిగి ఉంటుంది.

**నియంత్రణలో అంతర్జాతీయ లోటును తీర్చే దిశగా ఐఎల్ఓ:**

ప్రపంచవ్యాప్తంగా, గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ ఆర్థిక వ్యవస్థను నియంత్రించడానికి దేశాలు ఫ్రేమ్‌వర్క్‌లను అభివృద్ధి చేయాలనే పట్టులో ఉన్నాయి. ప్లాట్‌ఫామ్ కార్మికులను రక్షించడానికి నియంత్రణ ప్రయత్నాలు సాపేక్షంగా ప్రారంభ దశలో ఉన్నాయి, ఎక్కువగా 2022 నుండి ఉద్భవిస్తున్నాయి, ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు మూడు ప్రధాన విధానాలను అవలంబిస్తున్నాయి: ప్లాట్‌ఫామ్ కార్మికులను (యుఎస్, బెల్జియం, చిలీ ఈక్వెడార్) చేర్చడానికి ఉన్న కార్మిక చట్టాలను సవరించడం, గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ కార్మికుల కోసం ప్రత్యేకంగా స్వతంత్ర చట్టాన్ని ప్రవేశపెట్టడం (యూరోపియన్ యూనియన్, అర్జెంటీనా, పెరూ), మరియు ఇప్పటికే ఉన్న రక్షణలను విస్తరించడానికి ప్లాట్‌ఫామ్ కార్మికుల ఉపాధి స్థితిని స్పష్టం చేయడం (పోర్చుగల్ & మారిషస్)

ఇప్పటివరకు, చాలా నియంత్రణ చొరవలు అధిక ఆదాయ దేశాల నుండి, ముఖ్యంగా యూరప్, ఉత్తర అమెరికా మరియు లాటిన్ అమెరికాలో నుండి వచ్చాయి. అందువల్ల, ఐఎల్ఓ యొక్క ప్రామాణిక–నిర్ణయ ప్రతిపాదన ప్రస్తుతం ప్లాట్‌ఫామ్ పని కోసం వారి స్వంత నియంత్రణ చట్రాలను రూపొందించే దేశాలకు ప్రపంచ సూచన బిందువును అందిస్తుంది

**భారతదేశంఅడుగు ముందుకు:**

ఐఎల్ఓ లో ఈ చర్చలు ప్రపంచ నిబంధనలను రూపొందిస్తున్నప్పటికీ. భారతదేశం తన ప్లాట్‌ఫామ్ వర్క్‌ఫోర్స్‌ను రక్షించుకోవడానికి గణనీయమైన జాతీయ సంస్కరణలను కూడా చేపట్టింది. సామాజిక భద్రతా నియమావళి (సిఎస్ఎస్) 2020 ప్లాట్‌ఫామ్ కార్మికులను ఒక ప్రత్యేక వర్గంగా గుర్తిస్తుంది మరియు జీవిత మరియు వైకల్య భీమా, ప్రమాద కవరేజ్, ఆరోగ్య మరియు ప్రసూతి ప్రయోజనాలు, పెన్షన్ పథకాలు మరియు క్రెచ్ సౌకర్యాలు వంటి సమగ్ర సంక్షేమ చర్యలకు పునాది వేస్తుంది. సిఎస్ఎస్ 2020 సామాజిక భద్రతా నిధిని మరియు పర్యవేక్షణ కోసం జాతీయ సామాజిక భద్రతా బోర్డును ఏర్పాటు చేయడాన్ని కూడా అందిస్తుంది.

**ఇ–శ్రమ్ డేటాబేస్‌తో ముందున్న భారత్:**

భారతదేశపు ఇ–శ్రమ్ పోర్టల్, జాతీయ డిజిటల్ డేటాబేస్, గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్‌తో సహా ఇప్పటికే 300 మిలియన్ల అసంఘటిత కార్మికులను నమోదు చేసింది, ఇది సంక్షేమ ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకుంది. 2025–26 కేంద్ర బడ్జెట్ ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేయడం, ఇ–శ్రమ్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళీకృతం చేయడం మరియు ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యతను విస్తరించడం వంటి కీలక అంశాలతో ఈ శ్రామిక శక్తిని మరింత బలపరిచింది.

కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ యొక్క పైలట్ చొరవ ప్లాట్‌ఫారమ్ కార్మికులు మరియు అగ్రిగేటర్‌లను ఇ–శ్రమ్ పోర్టల్‌లోకి తీసుకురావడంలో చురుకుగా ఉంది. అర్బన్ కంపెనీ, జొమాటో, బిల్న్‌కిట్ మరియు అంకుల్ డెలివరీ వంటి ప్రధాన కంపెనీలు ఇప్పటికే ఈ ప్రయత్నంలో చేరాయి. అదనంగా, రాజస్థాన్ మరియు కర్ణాటక వంటి రాష్ట్రాలు చట్టాలను రూపొందించాయి మరియు జార?ండ్ గిగ్ కార్మికుల కోసం ప్రత్యేకంగా ముసాయిదా బిల్లులను ప్రతిపాదించింది, ఇవి ఈ కార్మికుల సామాజిక భద్రత కోసం చర్యలను అందిస్తాయి.

అయితే, ఉపాధి వర్గీకరణ యొక్క క్లిష్టమైన సమస్యను స్పష్టంగా పరిష్కరించకుండా ప్రధానంగా సామాజిక భద్రతా కవరేజీపై దృష్టి సారించినందుకు భారతదేశం యొక్క విధానం విమర్శలను ఎదుర్కొంది. అభివృద్ధి చెందుతున్న దేశంగా, భారతదేశం ప్లాట్‌ఫామ్ కార్మికులను రక్షించడం, ఆవిష్కరణలు, ఉద్యోగ సృష్టి మరియు ఈ రంగం అందించే వశ్యతను పెంపొందించడం అనే ద్వంద్వ సవాలును ఎదుర్కొంటుంది. కార్మికులను ఉద్యోగులుగా వర్గీకరిస్తే ప్లాట్‌ఫామ్‌ల ఖర్చులు 20–30శాతం పెరుగుతాయని అంచనాలు చూపిస్తున్నాయి. అయినప్పటికీ, లక్షలాది మంది పనితీరు గల కార్మికులకు సామాజిక భద్రతా కవరేజీని విస్తరించడం వారి పని పరిస్థితులను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన స్టెప్‌గా మిగిలిపోయింది.

**భవిష్యత్తు దిశగా త్రైపాక్షిక చర్చలు:**

ఐఎల్ఓ లో జరుగుతున్న త్రైపాక్షిక చర్చలు ప్రపంచవ్యాప్తంగా పని భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు. చివరికి ఒక కన్వెన్షన్ మరియు సిఫార్సును స్వీకరించడం ప్లాట్‌ఫామ్ పని నియంత్రణలో ఒక మలుపును సూచిస్తుంది మరియు గిగ్ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన నియంత్రణ అంతరాలను మూసివేయడంలో సహాయపడుతుంది. తదుపరి కీలక మైలురాయి సభ్య దేశాల ఆమోదం, ఇది ఈ అంతర్జాతీయ ప్రమాణాల వాస్తవ ప్రపంచ ప్రభావాన్ని నిర్ణయిస్తుంది. ప్లాట్‌ఫామ్ కార్మికుల హక్కులను గుర్తించడానికి ఐఎల్ఓ చేస్తున్న చురుకైన ప్రయత్నాలు సకాలంలో మరియు ప్రశంసనీయమైనవి. ప్లాట్‌ఫామ్ కార్మికుల హక్కులు, రక్షణలు మరియు గౌరవప్రదమైన పని పరిస్థితులు విశ్వవ్యాప్తంగా గుర్తించబడి అమలు చేయబడుతున్నాయని నిర్ధారించుకోవడానికి ఈ రంగానికి అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను అభివృద్ధి చేయడం చాలా అవసరం.



ప్రొఫెసర్. శ్రీగౌరి కోసూరి
డిపార్ట్‌మెంట్ ఆఫ్ లేబర్ లా
సవీత స్కూల్ ఆఫ్ లా,
సవీత విశ్వవిద్యాలయం,చెన్నై.

## ఈనెల 26న సింగపూర్‌కి ఏపీ సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ప్రతినిధులతో సమావేశం కానుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను వారికి వివరించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా తెలియజేస్తారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం మరియు మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నాలు జరగనున్నాయి.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు చేస్తున్న విదేశీ పర్యటనలు రాష్ట్రానికి ఎంతో ముఖ్యమైనవిగా భావిస్తున్నారు. గతంలో కూడా ఆయన పలుమార్లు విదేశాల్లో పర్యటించి భారీ ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి

తీసుకురావడంలో సఫలమయ్యారు. సింగపూర్ పర్యటన కూడా అదే కోవలో జరుగుతుందని భావిస్తున్నారు.

ఈ పర్యటన ద్వారా సింగపూర్ మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య సంబంధాలు మరింత బలపడతాయని ఆశిస్తున్నారు. అంతేకాకుండా, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఉత్తమ విధానాలను కూడా స్వీకరించడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

## తిరుమలలో జీయంగార్ల చాతుర్మాస దీక్ష సంకల్పం

- మొదటి పేజీ తరువాయి

ఆషాఢ శుద్ధ ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి రోజున మేల్కొంటారని ప్రాశస్త్యం ఉంది. ఈ నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాస్యం అని అంటారు. చాతుర్మాస వ్రతం ప్రాచీన కాలం నుంచి ఆచనలో ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయి. ముందుగా శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి మఠంలో కలశ స్థాపన, కలశ పూజ, విష్వక్సేనారాధన, మేదినిపూజ, మృత్సంగ్రహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తరువాత సేకరించిన పుట్ట మన్నుకు ప్రత్యేక పూజలు నిర్వహించి చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. అనంతరం శ్రీ పెద్దజీయంగారు తిరుమల బేడి ఆంజనేయస్వామివారి ఆలయం పక్కనగల జీయ్యంగారి మఠం దగ్గరనుంచి శ్రీ చిన్నజీయంగారు , ఇతర శిష్యబృందంతో తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ స్వామి పుష్కరిణి, శ్రీ వరాహస్వామివారి బాలాలయాన్ని సందర్శించారు. అక్కడినుంచి మంగళవాయిద్యాలతో శ్రీవారి ఆలయానికి విచ్చేశారు.

శ్రీవారి ఆలయ మహద్వారం చెంత టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఇతర ఆలయ అధికారులతో కలిసి సంప్రదాయబద్ధంగా

స్వాగతం పలికారు. శ్రీ జీయంగార్లు శ్రీవారిని దర్శించుకున్న తరువాత శ్రీ పెద్దజీయంగారికి మేల్‌చాట్ వస్త్రాన్ని, శ్రీ చిన్నజీయంగారికి నూలుచాట్ వస్త్రాన్ని బహూకరించారు. అనంతరం శ్రీపెద్దజీయర్ మఠంలో శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్నజీయర్‌స్వామి కలిసి ఈవో, అదనపు ఈవోలను శాలువతో సన్మానించారు.

## మా అణ్వాయుధ కార్యక్రమం శాంతియుత ప్రయోజనాల కోసమే

- మొదటి పేజీ తరువాయి

ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో పాకిస్థాన్ నుంచి "అణు బ్లాక్‌మెయిల్" కుట్రలు జరిగాయని ఆరోపణలు రావడంతో, భారత్ వాటిని ద్వైపాక్షికంగా ఎదుర్కొంటామని శపథం చేసింది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనే, భారత్ సింధు నదీ జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. దీనికి ప్రతిస్పందనగా, పాకిస్తాన్ తమ "సంపూర్ణ బలంతో" ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. ఈ ప్రకటన అణు బెదిరింపుగానే భావించాల్సి ఉంటుందని విస్తృతంగా ప్రచారం జరిగింది.ఏప్రిల్ 22న పహల్గామ్ దాడికి ప్రతీకారంగా మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సైనిక చర్యలు చేపట్టారు.

ఈ నేపథ్యంలోనే షెహబాజ్ షరీఫ్ అణ్వాయుధాల గురించి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. పాకిస్థాన్ యొక్క అణ్వాయుధ సామర్థ్యం దేశ భద్రతకు కట్టుబడి ఉందని, కానీ అది దౌర్జన్యం చేసేందుకు ఉద్దేశించినది కాదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడటమే పాకిస్థాన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## వైసీపీ నాయకుల్లో ఒక మహానటి ఉంది

- మొదటి పేజీ తరువాయి

కుట్రలు చేస్తోందని, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి పైశాచిక రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకుల్లో ఒక మహానటి ఉందన్నారు.

కృష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ వివాదంమంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, కృష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ కారును టీడీపీ నాయకులు వదిలేశారని, అయితే ఆమె కావాలనే తిరిగి వచ్చి పోలీసులను, టీడీపీ నాయకులను దుర్భాషలాడారని ఆరోపించారు. ఈ సంఘటనను టీడీపీ నాయకత్వానికి అంటగట్టి, రాష్ట్రవ్యాప్తంగా బీసీలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా, ఆ ప్రయత్నంలో వైసీపీ విఫలమైందని ఆయన తెలిపారు. రాష్ట్రమంతా భగ్గుమనిపించాలని చూసి అడ్డంగా బుక్ అయిపోయారు... ఈ కుట్రల వెనుక వైసీపీ అధినేత జగన్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు.

లివైసీపీ రాక్షస రాజకీయాలు

వైసీపీ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని కొల్లు రవీంద్ర విమర్శించారు. "వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని రావణకాష్ఠం చేయడానికి పూనుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా, పరిశ్రమలు ఏర్పాటు కాకుండా చేశారు. బీసీలను రెచ్చగొట్టి, కులాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేస్తున్నారు" అని ఆయన ఆరోపించారు. గుడివాడలో సభ పేరుతో రాద్ధాంతం సృష్టించడం, బీసీ మహిళను అడాం పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూడటం వైసీపీ నీచ రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.

**జగన్ రెడ్డి హత్యా రాజకీయాలు**

వైసీపీ అధినేత జగన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించిన మంత్రి, ఒక దళిత వృద్ధుడిని కారుతో తొక్కించి చంపడం, వివేకానంద రెడ్డి హత్యను గుండెపోటుగా చిత్రీకరించడం వంటి ఆరోపణలు చేశారు. "పేర్ని నాని పామర్రు సభలో 'చీకట్లో కన్ను కొడితే నరికేయాలి' అని మాట్లాడారు. ఇలాంటి రాక్షస ఆలోచనలు వైసీపీ నాయకులకు సర్వసాధారణం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు మానవత్వం లేని పైశాచిక రాజకీయాలకు పాల్పడుతున్నారని, ప్రజలు వారి నీచ ఆలోచనలను గుర్తిస్తున్నారని హెచ్చరించారు.

**కూటమి అభివృద్ధి ప్రయత్నాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి రవీంద్ర తెలిపారు. "పెట్టుబడులు తీసుకొచ్చి, పరిశ్రమలు ఏర్పాటు చేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు మా నాయకులు తాపత్రయపడుతున్నారు. కానీ, వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని అశాంతిలోకి నెట్టాలని చూస్తున్నారు" అని ఆయన విమర్శించారు. అమరావతి రాజధాని నిర్మాణం, స్టీల్ ప్లాంట్ లాభాల బాట, ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు ఆర్థిక సహాయం వంటి ప్రభుత్వ కార్యక్రమాలను ఆయన ఉదాహరించారు.

పెన్ పవర్
ప్రకాశం



## చీకటి గదిలో తుప్పు పట్టి శిధిలమైపోతున్న

# 218 ప్రభుత్వ సైకిళ్లు

**పాఠశాలలో చదువుతున్న బాలికల కొరకు గత తెలుగుదేశం ప్రభుత్వం సరఫరా చేసిన నేను బడికి వస్తా పథకం సైకిల్లు.**

**దాదాపు 7 సంవత్సరాలుగా తాళం వేసిన తరగతి గదిలో బందీలుగా ఉన్న సైకిళ్ళు.**

**పట్టించుకోని విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు.**

**దుర్వినియోగం అవుతున్న దాదాపు 18 లక్షల రూపాయల ప్రభుత్వ ధనం.**

**కొమరోలు పెన్ పవర్ జూలై13**

పాఠశాలలో చదువుతున్న బాలికల సౌకర్యార్థం 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం నేను బడికి వస్తా పథకం ద్వారా సరఫరా చేసిన 218 సైకిళ్ళు గత ఏడేళ్లుగా తరగతి గదిలో బంధిలుగా ఉంటూ నిరుపయోగంగా మారి తుప్పు పడుతున్నాయి. 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాఠశాలలో చదువుతున్న బాలికల సౌకర్యార్థం నేను బడికి వస్తా పథకం ప్రవేశపెట్టి సైకిళ్ళు తయారు చేయించారు .అందులో భాగంగా కొమరోలు మండలంలోని పాఠశాలలకు 2018 –19 విద్యా సంవత్సరంలో 417సైకిళ్లు మంజూరయ్యాయి . 2017– 18 విద్యా సంవత్సరంలో మంజూరైన సైకిళ్లను పంపిణీ చేయగా మరో 27 సైకిళ్లు మిగిలాయి. వాటితో పాటు 2018 19 విద్యా సంవత్సరానికి మంజూరైన 417 సైకిలను పంపిణీ చేసినందుకు చర్యలు తీసుకున్నారు . వాటిని మండలంలోని పలు పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు పంపిణీ చేయగా, అన్ ఎయిడెడ్ పాఠశాలకు సైకిల్ పంపిణీ చేయరాదని అభ్యంతరాలు వ్యక్తం కావడంతో 218 సైకిళ్ళు పంపిణీకి నోచుకోలేదు. దీనితో సదరు 218 సైకిళ్లను ఒక పాఠశాలలోని పురాతన తరగతి గదిలో చైన్లతో కట్టివేసి నిల్వ ఉంచారు. అయితే ఆ తర్వాత సైకిల్ ల గురించి కొమరోలు మండల విద్యాశాఖ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంతో, 218 సైకిళ్ళు గత ఏడేళ్లుగా గా పురాతన తరగతి గదిలో బందీలుగా మారి తుప్పు పడుతూ నిరుపయంగా ఉంటున్నాయి. కొమరోలు మండలంలోని పాఠశాలల్లో అనేకమంది నిరుపేద బాలికలు చదువుకుంటున్నారు. అయితే వారికి సైకిల్ పంపిణీ చేయకపోగా, మిగిలిన సైకిలను జిల్లా అధికారులకు అప్పగించలేదు. అటు స్థానిక మండలంలోని పాఠశాలలకు సైకిళ్లను పంపిణీ చేయక, ఇటు వాటిని తిరిగి జిల్లా కేంద్రానికి పంపించక పోవటంతో 218 సైకిళ్ళు గత 7 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంటూ తుప్పు పడుతున్నాయి. "తుప్పు పడుతున్న 2018 నేను బడికి వస్తా పథకం సైకిళ్లు" అనే శీర్షికతో గత ఏడాది పెన్ పవర్ దినపత్రికలో వార్తా కథనం వెలువడింది. అయినప్పటికీ మండల విద్యాశాఖ అధికారులలో ఎలాంటి స్పందన, చలనం కనిపించకపోగా ,కనీసం సైకిల్ల పరిస్థితి ఎలా ఉందో అని చూసేందుకు కూడా గది తాళాలు తెరవకపోవడం తో ప్రజలు విమర్శిస్తున్నారు. ఒక్కొక్క సైకిల్ విలువ దాదాపుగా 8,000 రూపాయలకు పైగా ఉంటుందని ,దీనితో ప్రభుత్వ ఆశయాన్ని నీరు కారుస్తూ, దాదాపు 18 లక్షల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న సంబంధిత మండల విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని మండలంలోని విద్యావేత్తలు ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బర్లీ పొగాకు రైతుల

# సంక్షేమానికి కృషి

**- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

**-నేడు మార్టూరు,అడుసుమల్లి బర్లీ కేంద్రాలు**

**-15న గొనసపూడి కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్న ఎమ్మెల్యే ఏలూరి**




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 13**

బర్లీ పొగాకు రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో మరో మూడు బర్లీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న గోడౌన్ సౌకర్యాన్ని, సామర్థ్యాన్ని పరిశీలించి రైతుల పంటను కొనుగోలు చేసేలా శరవేగంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడం చరిత్రలో ఓ కిలక నిర్ణయం అన్నారు. ఈనెల 14వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు మార్టూరు వ్యవసాయ మార్కెట్ గోడౌన్ (ఏఎంసీ) లో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మధ్యాహ్నం 12.00 గంటలకు పర్చూరు మండలం అడుసుమల్లిలో యద్దనపుడి మండల రైతుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన మరో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ నెల 15 వ తేదీన మంగళవారం సాయంత్రం 4.00 గంటలకు గోనసపూడిలో నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. సాయంత్రం 5.00 గంటలకు గోనసపూడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ప్రభుత్వం ఏడాదిలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామని వెల్లడించారు.

# రాష్ట్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**కూటమి పాలన పై ప్రజల్లో హర్షాతిరేకాలు -పోట్లూరులో గడపగడపలోఎమ్మెల్యేకు ఘన స్వాగతం.**

**పోట్లూరు వేంకటేశ్వరస్వామిగుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే.**

**గ్రామాల అభివృద్ధిపై కూటమి సర్కార్ ప్రత్యేక దృష్టి -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.**









**గుడ్లూరు, పెన్ పవర్, జులై 13**

రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా, ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పోట్లూరు గ్రామంలో ఎస్.టీ కాలనీలో, గ్రామంలో ఆదివారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ తొలి సంవత్సరంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన సంక్షేమం మరియు అభివృద్ధిని కరపత్రాలు పంపిణీ చేసి ఇంటింటికీ వివరించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రానున్న నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గంలో జరగబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. చంద్రబాబునాయుడు స్ఫూర్తితో కందుకూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. దీనికి అనుగుణంగానే అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పోట్లూరు గ్రామంలో ప్రజలు తమకు నూతన కాలువలు రోడ్లు సమస్య చెప్పగా వెంటనే ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి తప్పకుండా కాలువలు రోడ్లు నిర్మిస్తామని ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జగన్ గత ఐదేళ్ల పాలనలో విసిగి వేసారి పోయిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి 164 స్థానాలతో బ్రహ్మరథం పట్టారని గుర్తు చేశారు. జగన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్వనాశనం చేసినా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుభవంతో ఇచ్చిన హామీలు అమలు చేయడం ప్రజలలో కూటమి ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని నిలబెట్టింది అన్నారు. దేశంలో 4000 పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని అన్నారు.. వైకాపా ఐదేళ్ల పాలనలో రౌడీయిజం, గుండాయిజం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ప్రజలే ప్రశ్నిస్తున్నారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో ఏదో ఒక అలజడి సృష్టించి శాంతిభద్రతలు విఘాతం కలిగించేలా చేయాలని జగన్ రెడ్డి, వైకాపా నాయకులు ఆలోచిస్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు గ్రామస్తులు మరియు మండల నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు, పొట్లూరు గ్రామంలో ఎమ్మెల్యే వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాతపల్లి శ్రీనివాసరాజు, గ్రామ నాయకులు రహంతుల్లా, సుబ్బారావు, మస్తాన్, పార్టీ నాయకులు ఉమ్మనేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవులు, మేకల మాల్యాద్రి, ఉన్నం వెంకటేశ్వర్లు మద్దసాని శీను, షేక్ బాబు, పోలుగంగు కృష్ణ, గద్దగుంట శ్రీను, నరాల మాలకొండ రెడ్డి, యానాది, బొబ్బూరి నాగేశ్వరరావు, వీరంరాజు, అల్లం సుమతి, జొన్నలగడ్డ రవణమ్మ, జాజుల కొండయ్య, కృష్ణయ్య, అట్ల కోటయ్య, చిత్తారు మల్లికార్జున, పువ్వాడి వేణు, ఉమ్మడిపోలు హరిబాబు, గుత్తా మాలకొండయ్య, అక్కిలగుంట ప్రకాశం మరియు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలేశుని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జులై 13**

తిరుమల శ్రీవారిని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్ రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లు ఆదివారం నాడు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారుతిరుమలలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ , ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు - గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తదితరులు దర్శించుకున్నారు.

# గిద్దలూరు మున్సిపాలిటీ 11వ వార్డులో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జులై 13**

గిద్దలూరు మున్సిపాలిటీలోని 11 వ వార్డ్ నటరాజ్ బజార్ , కుసుమ హరినాథ్ దేవాలయం వద్ద మంచి నీటి పైపులు లీకేజ్ కావడం వలన మురుగునీరుతో ఆ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతుంటే ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకొని వెళ్ళగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వార్డ్ కౌన్సిలర్ లోక్కు. రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం వార్డు ప్రజలకు నీటి కష్టాల నుంచి తొలగించడానికి నూతన పైపులైను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్పందించిన శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి కౌన్సిలర్ లోక్కు. రమేష్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మోడీ పాలనలో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పరిశ్రమలు

**- ఇండిపెండెంట్ లేబర్ పార్టీ**
**రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం**




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జులై 13**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న పరిశ్రమలను కారు చౌకగా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అమ్ముకుంటుందని మొత్తం పరిశ్రమలన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పోతున్నాయని ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం అన్నారు. ఆదివారం స్థానిక మంగమూరు రోడ్ లోని మూడు బొమ్మల సెంటర్ వద్ద ఐఎల్ పి జిల్లా కార్యాలయంలో సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న దాసరి సుందరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం గావించాలని ఐ.ఎల్. పి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పరిశ్రమలన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పోతే దేశ సంపద కొద్ది మంది చేతుల్లోనే పోగుపడుతుందని ఆయన ఆరోపించారు. తద్వారా పేదరికం పెరిగిపోయే ప్రమాదం ఉందని దాసరి సుందరం ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమను కూడా దోచుకోవడానికి ఎనిమిది గంటల పనిని 12 గంటలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని దీనిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఈ దేశ శ్రామిక వర్గంపై ఉందని ఆ శ్రామిక వర్గం చేసే పోరాటాలకు ఇండిపెండెంట్ లేబర్ పార్టీ తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఈ ప్రచార యాత్ర వచ్చేనెల పార్టీ వ్యవస్థాపక దినం అయిన ఆగస్టు 15న ఒంగోలులో ముగుస్తుందని తెలియజేశారు. ఐ ఎల్ పి కార్యకర్తలు, ప్రజలు, శ్రామికులు ఈ ప్రచార కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రచార యాత్రకు సంబంధించి ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి జిల్లా అధ్యక్షులు కట్టా వరప్రసాద్, జిల్లా కార్యదర్శి దాసరి సంగీతరావు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కటికాల కార్తీక్, దాసరి లెనిన్ బాబు, పి జార్జి, డి అంకయ్య, బి చరణ్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి

- రాష్ట్ర కమ్మవారి సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ మురళీకృష్ణ పిలుపు
- అట్టహాసంగా ఏపీ కమ్మవారి సేవాసమాఖ్య రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం
- రాష్ట్ర వ్యాపితంగా భారీగా హాజరైన ప్రతినిధులు









**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 13**

కమ్మవారి సేవా సమాఖ్య ఆధ్వర్యంలో సామాజిక సేవకార్యక్రమాలు విస్తృతంచేసేందుకు ప్రతి ఒక్క కమ్మ సామాజిక మేధావులు పెద్దలు ముందుకురావాలని రాష్ట్ర కమ్మవారి సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. విజయవాడ గురునానాక్ కాలనీలోని ఫన్ టైమ్స్ రిక్రియేషన్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవాసమాఖ్య రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశానికి రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లాలనుండి సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మండవ రమ సంధానకర్త గా వ్యవహరించారు. కార్యక్రమానికి కమ్మవారి సేవా సమాఖ్య గౌరవ అధ్యక్షులు డాక్టర్ గన్ని భాస్కరరావు సభా అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఐక్యత లేకపోవడం వల్ల అనేక కార్యక్రమాలు చేయటానికి సాధ్యపడటం లేదని, పెద్దలు సభ్యుల సహకారంతో ఆర్థికంగా నిధి సేకరణ చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కృషి చేద్దామని కోరారు. కార్యక్రమాలు జరిపేటప్పుడు అనేక సమస్యలు,సవాళ్లు ఎదురైనప్పటికీ కమ్మవారి సేవా సమాఖ్య ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సమాయత్తం అయ్యేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేవలం కమ్మ కులానికే కాకుండా ఇతర వర్గాలలోని పేదలను గుర్తించి వారికి విద్య ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో అమరావతిలో రాష్ట్రస్థాయి కమ్మ భవన్ కార్యాలయ నిర్మాణానికి, డిజిటల్, భౌతిక గ్రంథాలయాలు ఏర్పాటు కోసం సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. దీనితోపాటు విద్యా ఉద్యోగ సలహాలు, హాస్టల్ వసతులు కల్పించే సేవా బృందం తో పాటు వైద్య, ఆర్థిక సహాయం అవసరమైన వారికి వేగవంతంగా అందించడం ముఖ్య ఉద్దేశం గా ఉండాలని పేర్కొన్నారు. ఇంకా అనేక కార్యక్రమాలు మున్ముందు కమ్మవారి సేవా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించేందుకు సభ్యుల సహకారం ఉండాలని అన్నారు. గూడూరు సత్యనారాయణ,సూరపనేని స్వరూప రాణి, మండలపు జగదీష్,గుమ్మడి రామకృష్ణ, కనకమెడల శ్రీనివాస చక్రవర్తి, బొర్రా గాంధీ, జీవి రాయుడు, సామినేని కోటేశ్వరరావు, నల్లూరి చలపతిరావు, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీకొన్న కారు -భర్త మృతి భార్యకు తీవ్ర గాయాలు



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 13:**

వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడం తో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన స్టేట్ హైవే రోడ్డు లోనిచింతలపాలెం సమీపంలోని చీతిరాల కత్వ వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగింది. ఈ ప్రమాదంలో గిద్దలూరుమండలం ఆదిమూర్తి పల్లె గ్రామానికి చెందిన సిరిగిరి చిన్న ఓబయ్య (52) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే గిద్దలూరు మండలం ఆదిమూర్తి పల్లె గ్రామానికి చెందిన సిరిగిరి చిన్న ఓబయ్య మిల్ట్రీ ఉద్యోగం రిటైర్డ్ అయ్యి హైదరాబాదులోని బోడుప్పల్లో నివాసమంటూ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. ఆదివారం మృతుడి స్వగ్రామమైన ఆదిమూర్తి పల్లెలో పోలేరమ్మ తిరుణాల ఉందని బంధువులు సమాచారం ఇచ్చారు. పోలేరమ్మ తిరుణాలకు హాజరయ్యేందుకు హైదరాబాదు నుండి శనివారం సాయంత్రం కారులో చిన్న ఓబయ్య అతని భార్య జ్యోతి కారులో స్వగ్రామానికి శనివారం సాయంత్రం బోడుప్పల్ నుండి బయలుదేరారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చిన్న ఓబయ్య అక్కడికక్కడే మృతి చెందగా, మృతుని భార్య జ్యోతికి తీవ్ర గాయాలు అయ్యాయి ఆమెకు వైద్య చికిత్స నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించగా ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్య చికిత్సల కొరకు మార్కాపురం తరలించినట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీస్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

## ఏ పి పి ఓ ఏ రాష్ట్ర అధ్యక్షులు జె శ్రీనివాసరావు




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెనపవర్ జూలై 12**

ప్రభుత్వం పోలీస్ సిబ్బంది సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జే. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నగరంలోని కళ్యాణి రెస్టారెంట్ సమావేశ మందిరం నందు నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గంతోపాటు జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు జె శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో పోలీస్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న టి ఏ డిఏ లను వెంటనే పొందే విధంగా ప్రభుత్వానికి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. పని భారం ఎక్కువ అవ్వడంతో పోలీస్ సిబ్బంది అనారోగ్యం పాలవుతున్నారని తద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందువలన వీక్లీ ఆఫ్ లు అమలు చేయాలన్నారు. ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి అన్ని విభాగాల సిబ్బందికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పోలీస్ సిబ్బందికి వారి సొంత జిల్లాల్లో నివేశన స్థలాలు మంజూరు చేయాలన్నారు. సబ్ ఇన్స్పెక్టర్లకు గజిటెడ్ హోదా కల్పించాలని చర్చించారు. ఆర్టీసీ నందు విధులపై ప్రయాణం చేస్తున్న పోలీస్ సిబ్బందికి పాస్ లు మంజూరు చేయాలన్నారు. సిపిఎస్ లో ఉన్న పోలీస్ సిబ్బందిని ఓ పి ఎస్ లోకి తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 2018లో పోలీస్ శాఖలో ఎక్కువ మందికి పదోన్నతులు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంఘం తరపున అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర సంఘంలో ఖాళీగా ఉన్న పదవులు ఏకగ్రీవంగా భర్తీ చేయడం జరిగింది. ఇందులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సింగరాయకొండ సిఐ సిహెచ్. హజరత్తయ్య, వైస్ ప్రెసిడెంట్ గా ఆర్ ఎస్ ఐ వి. తిరుపతి స్వామి, కో ఆప్షన్ సభ్యునిగా మార్కాపురం ఎస్బీ ఏఎస్ఐ ఐ. మాల్యాద్రిని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# 15న జాబ్ మేళా...

**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జూలై 13**

జిల్లా ఉపాధి కార్యాలయం, ఒంగోలు వారి ఆధ్వర్యములో ఈ నెల 15వ తారీఖున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కార్యాలయం అధికారి కే రమాదేవి ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో బి.ఎఫ్.ఐ.ఎల్ (ఇండస్ఇండ్ బ్యాంక్), విజన్ ఇండియా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,రిలయన్స్, నిప్పాన్, లైఫ్ ఇన్సూరెన్స్, ఈనాడు, టీ.ఐ.ఇ.ఎల్ కంపెనీ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్,తయారీ,లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్లు అలాగే మార్కెటింగ్ సెక్టార్ లలో వివిధ రకాల ఖాళీలను భర్తీ చేయుటకు టెన్త్, ఐ.టి.ఐ, ఇంటర్మీడియేట్, డిప్లమో, ఏదైనా డిగ్రీ చదువులు పూర్తి చేసిన వారు అర్హులు అని తెలిపారు. ఇంటర్వ్యూ లు జిల్లా ఉపాది కార్యాలయం, ఒంగోలు నందు ఈ నెల 15 వ తేదీన (మంగళవారం) ఉదయం 10:00 గం.ల నుంచి సాయంత్రం 3గం.ల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు జీతం నెలకు 12,000/- నుండి 28,000/- వరకు ఉంటుంది అని అన్నారు. పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహకం ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 18సం,, నుండి 30 సం,,మధ్య గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూ కు ఆధార్ కార్డు,సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరములకు ఆఫీసు పని సమయాలు 08592-281776 లను సంప్రదించాలని కోరారు.

# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**పొదిలి ఏఎంసీ చైర్మన్ ఇమాంస స్పష్టం**







**పొదిలి, పెన్ పవర్, జూలై 13**

రాష్ట్రంలో ప్రజాభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా చెప్పారు ఆదివారం నాడు పొదిలిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని స్పష్టం చేశారు అలాగే ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఇమాంస తో పాటు తెలుగుదేశం నాయకులు షేక్ కరీ మూన్, షేక్ మస్తాన్ తోపాటు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరులో మున్సిపల్ కార్మికుల ఆందోళన

**గిద్దలూరు పెన్ పవర్ జులై 13**

గిద్దలూరు మున్సిపాలిటీ లో ఇంజనీరింగ్ కార్మికులు ఆదివారం సాయంత్రం నుంచి విధులను బహిష్కరించి కార్యాలయం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం నుంచి విధులను బహిష్కరిస్తున్నామని వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు కోరారు.



# రెడ కాసిం స్వాముల వారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలి

బాదినేని పల్లెలోని రెడ ఖాసిం స్వాములవారి పీర్లను దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి తదితర నేతలు. -ఘన స్వాగతం పలికిన పీర్ల చావిడి ముజావర్లు, గ్రామ పెద్దలు









**కొమరోలు పెన్ పవర్ జూలై 13**

రెడ కాసిం స్వాముల వారి కరుణాకటాక్షాలు, చల్లని దీవెనలు బాదినేని పల్లె పంచాయతీ తో పాటు గిద్దలూరు నియోజకవర్గ ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి తదితరులు ఆకాంక్షిస్తూ, ప్రార్ధనలు చేశారు. కొమరోలు మండలం బాదినేని పల్లె లో గల రెడ ఖాసిం స్వాములవారి పీర్ల మొహరం వేడుకలు గత వారం రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి ముత్తముల కృష్ణ కిషోర్ రెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ కన్వీనర్ బిజ్జాల తిరుమలరెడ్డి, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్ షేక్ హసీనా, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ నబి, బాదినేని పల్లి గ్రామ సర్పంచ్ జయరామిరెడ్డి ,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాలుగుళ్ళ మల్లికార్జున్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, తదితరు నేతలు బాదినేని పల్లె గ్రామానికి వెళ్లి పీర్ల చావిడిలో ప్రతిష్టించిన రెడ ఖాసిం స్వాముల వారి పీర్లను దర్శించుకున్నారు. ఆ సందర్భంగా పీర్ల చావిడి ముజావర్లు, గ్రామ పెద్దలు, కూటమి పార్టీల కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులకు గ్రామం వెలుపల మేళ తాళాలతో ఘన స్వాగతం పలికి పీర్ల చావిడి వద్దకు ఊరేగింపుగా చేర్చారు. ఆ సందర్భంగా ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ ఖాసిం స్వాముల వారి పీర్లను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముజావర్లు, ఫకీర్లు తెలుగుదేశం పార్టీ పార్టీ నాయకులను ఆశీర్వదించారు, రెడ కాసిం స్వాముల వారి కరుణాకటాక్షాలు, చల్లని దీవెనలు బానేని పల్లె పంచాయతీలోని ప్రజలందరి తోపాటు ,కొమరోలు మండల ప్రజలపై ,గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకాంక్షిస్తూ స్వాముల వారిని ప్రార్ధించారు. కుల మతాలకతీతంగా మొహరం వేడుకలను ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నదని, ఇదే సాంప్రదాయాన్ని తరతరాలుగా కొనసాగించి మతసామరస్యాన్ని కాపాడాలని ముత్మల కృష్ణ కిషోర్ రెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి తదితరులు ఆకాంక్షించారు. ఆ కార్యక్రమంలో బాదినేని పల్లె గ్రామ పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో శ్రీ కోట సత్యమాంబా దేవి



**బేస్తవారిపేట,పెన్ పవర్ జూలై 13 :**

ఆషాడ మాసం ఆదివారం కావడంతో శ్రీ కోట సత్యమంబా దేవి భక్తులకు శాఖంబరి అలంకరణలో భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు దర్శనం కల్పించారు. బేస్తవారిపేట మండలం గొట్లమిళ్ళ గ్రామంలో ఉన్న సత్యమంబాదేవినీ అన్ని రకాల కూరగాయలు పండ్లతో ప్రత్యేక అలంకరణ చేశారు.ఆలయానికి భక్తులు భారీగా చేరుకొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం ఆదివారం మహిళలు, పురుషులు ఆలయానికి భారీగా తరలివచ్చి అమ్మవారిని నైవేద్యాలు, బోనాలుసమర్పించారు.మొక్కు మొక్కులు ఉన్నటువంటి భక్తులు అమ్మవారికి కుంకుమ ఎద్దుల బండ్లు కట్టి మేళతాళలతో ఊరేగింపుగా వచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు.దేవస్థాన కమిటీ సభ్యులు రమణస్వామి ఆధ్వర్యంలో శ్రీనివాసులు,వెంగళరావు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కమిటీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆషాడంలో మొక్కుబడి ఉన్నటువంటి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని దర్శించుకునేందుకు కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు,గిద్దలూరు మండల ప్రజలతోపాటు మార్కాపురం మరియు నంద్యాల నుండి భారీగా భక్తులు తరలించారు.భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆర్ కె పల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 13**

మండల పరిధిలోని ఆర్ కె పల్లి గ్రామంలోని బూత్ నెంబర్ 68లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు సూచనల మేరకు మండల యూనిట్ ఇన్చార్జి చావా చంద్రశేఖర్, బూత్ ఇంచార్జి చావా సుబ్బయ్య ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని యాప్ లో నమోదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రతి నెల ఒకటవ తేదీన 4000 రూపాయలు పింఛన్ల పంపిణీ , మహిళలకు దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం కింద ఒక ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి డబ్బులు వారి తల్లుల ఖాతాలో జమ చేయడం ద్వారా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ప్రతి కుటుంబంలో ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం చూపుతామని ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా జడ్పీ ఛైర్మన్ పై దాడి హేయమైన చర్య

### - ప్రకాశంజిల్లా జడ్పీ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ

**కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 13**

కృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హారిక పై టిడిపి గుండాలు చేసిన దాడి హేయమైన చర్య అని ప్రకాశంజిల్లా జడ్పీ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. ఒంగోలు వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జిల్లా పరిషత్ చైర్మన్ లకు గన్ మెన్ లను తీసేయడం జరిగిందని తెలిపారు. వైఎస్ఆర్సిపి మీద వరుస దాడులు చేయడమే కాకుండా బీసీ మహిళా నాయకురాలు మీద నిస్సిగ్గుగా దాడులకు పాల్పడుతున్నారని ఈ దాడులను తీవ్రంగా ఖడిస్తున్నట్లు ఆమె చెప్పారు. అధికారం చేతిలో ఉందని ముఖ్యమంత్రి చెప్పినట్లు పోలీసులు నస్తున్నారని రేపు మా ప్రభుత్వం వచ్చినప్పుడు మేము కూడా ఇదే తరహాలో బదులు చెప్తామని ఆమె హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే టిడిపి నాయకులు దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడటం దారుణం అన్నారు. మహిళలకు భద్రత కల్పిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు మాట తప్పి మహిళల పై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. దీనిని పరిపాలన అనరు అని చంద్రబాబు నాయుడు శాడిజమని అంటారని ఆమె మండిపడ్డారు. ఒక రాజకీయ పార్టీగా తమ కార్యక్రమాలను చేసుకోకూడదా అని ప్రశ్నించారు. మహిళలని కూడా చూడకుండా దాడులకు పాల్పడుతున్నారని వైసీపీ కార్యక్రమాలకు వెళ్తున్న మహిళలను అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. వైసిపి పార్టీ అంటే భయమా అని అన్నారు. రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతుందనడానికి ఈ దాడి పెద్ద నిదర్శనమని అన్నారు. ఇకముందు ఇలాంటి దాడులకు పాల్పడితే



సహించేది లేదని మహిళలంతా ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, హెచ్ఎంపాడు ఎంపిపి గాయం సావిత్రి, సన్నపు రెడ్డి రవణమ్మ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మేడికొండ జయంతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి, భూమిరెడ్డి రవణమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శి గోనెల మేరీ కుమారి రాష్ట్ర వాలంటీర్ కార్యదర్శి,పేరం ప్రసన్న ఒంగోలు నియోజకవర్గం ఎస్టి సెల్ అధ్యక్షురాలు, వడ్లముడి వాని ఒంగోలు నియోజకవర్గం అంగన్వాడీ అధ్యక్షురాలు, బత్తుల ప్రమీల ఒంగోలు సిటీ మహిళా అధ్యక్షురాలు, సయ్యద్ అప్సర్, నాగమణి, ముదుసు సంధ్య, బి. శైలజ, డి.నాగలక్ష్మి, కే.రమణ మద్దూలూరు సర్పంచ్, కె. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల పూర్తికి రూ.180 కోట్లు కేటాయించాలి - సిపిఎం

### జిల్లా కార్యదర్శి యస్.కే.మాబు డిమాండ్




**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జూలై 13**

అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్లకు 180 కోట్ల రూపాయలు తక్షణమే కేటాయించి నిర్మాణ పనులు పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యస్.కే.మాబు డిమాండ్ చేశారు. నగర కమిటీ సమావేశం జీ రమేష్ అధ్యక్షతన ఒంగోలు సుందరయ్య భవనంలో ఆదివారం జరిగినది. పార్టీ జిల్లా కార్యదర్శి యస్.కే.మాబు మాట్లాడుతూ 2018 లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించి నేటికి ఏడు సంవత్సరాలు అయినా లబ్ధిదారులకు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రివర్స్ టెండర్లు పిలిచి కాలయాపన చేయటం తప్ప సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఒక్క పైసా కూడా నిర్మాణానికి కేటాయించకపోవడం విచారించ దగ్గర విషయం అన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, తంబి శ్రీనివాసులు, వీరాస్వామి, టీ మహేష్ , బివి రావు, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## థాంక్స్...సారూ!

### అన్నాను కలసిన కాటూరి లక్ష్మి







**పొదిలి, పెన్ పవర్, జూలై 13**

పొదిలి నగర పంచాయతీ వైసిపి అంగన్వాడి విభాగపు అధ్యక్షురాలుగా నియమితులైన కాటూరి లక్ష్మి ఆదివారం నాడు వైసీపీ నాయకులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు మొదటిగా మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అన్నా రాంబాబును కలసి తన కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి తదితరులను కూడా లక్ష్మి కలసి వారికి శాలువాలు, పూలదండలతో సన్మానించి, తన కృతజ్ఞతలను తెలియజేశారు ఈ సందర్భంగా అన్నా రాంబాబు తో పాటు వైసీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, చెన్నారెడ్డిలు మాట్లాడుతూ వైసీపీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేయాలని సూచించారు.

# ఆనందోత్సవాలతో ఘనంగా ముగిసిన రెడకాసిం స్వాములవారి పీర్ల మహోత్సవ వేడుకలు

## పీర్లను స్నానానికి తరలించే కార్యక్రమం వేడుకలకు భారీగా తరలివచ్చిన భక్తులు

**కొమరోలు పెన్ పవర్ జూలై 13.**

కొమరోలు మండలం బాదినేని పల్లెలో పీర్ల చాబిడిలో ప్రతిష్టించిన రెడ ఖాసీం స్వామి పీర్ల పండుగ మహోత్సవ వేడుకలు ఆదివారం తో ఘనంగా ముగిశాయి. ఆ గ్రామంలో పీర్ల మహోత్సవ వేడుకలు గత వారం రోజులుగా ఆనందోత్సవాలతో ,భక్తిశ్రద్ధలతో ఘనంగా సాగుతున్నాయి కాగా శనివారం పెద్ద సరిగేసు నిర్వహించారు. ఆ సందర్భంగా పలు పూజ ,సాంస్కృతి కార్యక్రమాలతో పాటు రాష్ట్రస్థాయి బండలాగుడు పందెం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కాగా ఆదివారం రెడ కాసింస్వామి పీర్లను స్నానానికి తరలించే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ వేడుకలు తిలకించేందుకు పరిసర గ్రామాలకు చెందిన వేలాది





మంది ప్రజలు తరలివచ్చారు .మేళ తాళాలు, తప్పెట్లతో స్వామి వారి పీర్లను ఊరేగించి స్నానానికి తరలించారు, ఆ సందర్భంగా భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. పీర్ల పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా ముందు జాగ్రత్తగా కొమరోలు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. పీర్ల పండుగ మహోత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలు, ఆనందోత్సవాలతో, ఘనంగా ,ప్రశాంతంగా ముగియటం పట్ల పీర్ల చావడి నిర్వాహకులు, ముజావర్లు, గ్రామ పెద్దలు సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన భక్తులకు, పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ సహాయం





**కావలి : పెన్ పవర్-( ఆర్సి ఇంచార్జ్) జులై 13**

కావలి రూరల్ మండలం గౌరవరం గిరిజన కాలనీలో గోల్కొండ మునెయ్య, గోల్కొండ వెంకాయమ్మ గిరిజన కుటుంభం గౌరవరం లోని చేపల గుంటల వద్ద పని చేసుకొని జీవిస్తుంటారు. శనివారం ఉదయం చేపల గుంటల వద్ద పనికి వెళ్లిన సమయములో ఇల్లు పూర్తిగా కాలి పోయింది. వారికి ఒంటి మీద గుడ్డలు తప్ప ఏమీ మిగలలేదు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు చింతం బాబుల్ రెడ్డి,గిరిజన కార్యకర్త ఇండ్ల సురేంద్ర కావలి రెడ్ క్రాస్ కు సమాచారమిచ్చారు. ఆదివారం కావలి రెడ్ క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బృందం గౌరవరం గిరిజన కాలనీకి వెళ్లి తక్షణ సహాయంగా జిల్లా రెడ్ క్రాస్ అందించిన వంటపాత్రల సెట్, కావలి రెడ్ క్రాస్ ద్వారా నూతన దుస్తుల కిట్, జనిగర్ల మనోహర్ స్వంత నిధులతో 25 కిలోల బియ్యం బస్తా అందజేశారు.ఈ సందర్భంగా జనిగర్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రస్తుతం కొంత సామాగ్రిని తక్షణ సహాయంగా అందించామని, తదుపరి రెడ్ క్రాస్ సభ్యుల సహకారంతో మరికొంత సహాయ సామాగ్రి అందజేస్తామని అన్నారు. అగ్నిప్రమాద సమాచారం అందించగానే తమకు వంటపాత్రల సెట్ పంపిన జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ చామర్తి జనార్దన్ రాజుకు, అగ్నిప్రమాద సమాచారం అందించిన వారికి ధన్యవాదములు తెలియజేసారు. ఎక్కడైనా ఇటువంటి అగ్ని లేదా ఇతర ప్రకృతి వైపరిత్యం జరిగినపుడు కావలి ఆర్డీఓ కార్యాలయ ఆవరణలోని రెడ్ క్రాస్ కు సమాచారమందిస్తే తమ వంతు సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు బీదా లక్ష్మానంద, బెజవాడ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం పాము కాటుకు గురై చనిపోయిన అంకి పుష్పకి...

**సీతారాంపురం మండల టిడిపి నాయకులు చింతల శ్రీనివాసులు....**



**సీతారాంపురం పెన్ పవర్ జులై 13**

సీతారాంపురం మండలంలోని సింగారెడ్డి పల్లి గ్రామంలో శనివారం పాముకాటుకు గురై చనిపోయిన అంకి పుష్పకి సీతారాంపురం మండల టిడిపి నాయకులు చింతల శ్రీనివాసులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు... ఆదివారం ఉదయం సింగారెడ్డి గ్రామంలో చనిపోయిన సదరు మహిళ నివాసానికి టిడిపి నాయకులు వెళ్లి ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు సింగారెడ్డి పల్లి గ్రామస్తులు చింతల శ్రీనివాసులకి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పసుపులేటి వికాస్ బాబు. రఘు. శేఖర్. స్టూడియో మురళి. తిరుపాలు తదితరులు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి 11 ఏళ్లు -పివి కృష్ణ రావు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 13**

మోడీ వికసిత భారతదేశపు అమృతకాలం సేవ సూపరి పాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు నిండాయని మార్కాపురం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి పివి కృష్ణ రావు అన్నారు.ఈ సందర్భంగా మార్కాపురం పట్టణం 20వ బ్లాకు నందు ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణ రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశంలో నాలుగు కోట్లకు పైగా ఇల్లు నిర్మించారని రాష్ట్రంలో 23 లక్షల ఇల్లు మంజూరు చేయబడ్డాయని తెలిపారు. అనేక పథకాలు దేశవ్యాప్తంగా ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మద్యల లక్ష్మి, రాజ శ్రీకాంత్ ,ఎస్ ప్రవీణ్, రామకృష్ణ, సతీష్, వలి, లింగాల నాగరాజు, దండెబోయిన రాజుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

## కొండేటి గోపాల్ ప్రధాన కార్యదర్శి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 13**

శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సర్వసభ్య సమావేశం బొమ్మన మధు సూదన్ రావు అధ్యక్షతన జరిగినది,ఈ సందర్భంగా మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం, అదే విధంగా అసోసియేషన్గతంలో మాదిరిగానే అనేక సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో ఏర్పడినతుఫాను బాధితులకు మందులు, సంక్షేమనిధిఅందజేశారని, శివరాత్రి సందర్భంగా భక్తులకుబిస్కెట్స్, నీళ్ల బాటిల్స్ అందజేశామని, అదేవిధంగా హాస్టల్లో చదువుతున్న పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసామని, ఆలయ పరిసరాలలో నివసిస్తున్న బిచ్చగాళ్లకు దుపట్ల పంపిణీ చేశామని తెలియజేశారు.ప్రధాన కార్యదర్శి కొండేటి గోపాల్ అసోసియేషన్చే యవలసిన విధి విధానాలను, కార్యక్రమాలను ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి రాము గుప్త మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ మరియు ప్రభుత్వం సూచించిన ముఖ్య నియమ నిబంధనలను తెలియజేశారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో రాష్ట్రంలో ఈగల్ టీం ను ఏర్పాటు చేశారనితెలియజేశారు. మందుల దుకాణ యజమానులు మత్తును కలిగించే మందులను డాక్టర్ రసీదు లేకుండా అమ్మ రాదని, సమాజాన్ని కాపాడవలసిన బాధ్యత అందరి మీద ఉందని, అదే విధంగా ఎవరైనా మందుల దుకాణాలపై మత్తు మందుల కోసం దౌర్జన్యం చేస్తే పోలీస్ సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. అసోసియేషన్ కోశాధికారి మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు ప్రయత్నం చేస్తానని, అదే విధంగా గడిచిన సంవత్సరం యొక్క లెక్కల వివరాలను తెలియజేశారు. చివరగా శ్రీకాళహస్తి పట్టణంలో గత 45 సంవత్సరాలుగా అసోసియేషన్ సేవలు చేస్తున్న పెద్దలను సత్కరించడం జరిగినది.

# శ్రోతలను అలరించిన త్యాగరాజ సంకీర్తన కచేరి




**పలమనేరు పెన్ పవర్ జులై 13**

పలమనేరు పట్టణానికి సమీపంలోని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో ఆదివారం జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ సహకారంతో జరిగిన త్యాగరాజ సంకీర్తన కచేరి శ్రోతలను అలరించింది.ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు సాయి తేజస్ చంద్రశేఖర్ (గానం)అర్జున్ దినకర్ (వయోలిన్) జి.ఎస్.నాగరాజు (మృదంగం) సుమనా చంద్రశేఖర్ (ఘటం) చేసిన కచేరి ఆద్యంతం శ్రోతలను కట్టిపడేసింది. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పైనేని తులసినాథం నాయుడు మాట్లాడుతూ.. సంగీతానికి అనువైన భాష తెలుగు మాత్రమేనన్నారు. తెలుగు భాషను కాపాడుకున్నప్పుడే సంగీత సాహిత్యాలు మనగలుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జెటిడి నిర్వాహకులు ధనంజయ,రాఘవేంద్ర, ప్రణమ్య,సాయి తేజస్విని,డాక్టర్ రజని,హరిత,విద్య, నవీన్,శ్రీపురం సీతారామయ్య, ఉమామహేశ్వర్ రెడ్డి, బాలసుందరం, ఎల్లంపల్లి నరేంద్రబాబు, విజయ్ కుమార్,దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.కాగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప విద్వాంసులను ఘనంగా సత్కరించారు.

# పేదలకు అండగా ఎన్డీయే సర్కార్

## -డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 13**

సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతాన్ని తుచ తప్పకుండా పాటిస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధి ప్రాథమిక అంశాలుగా పరిపాలించే తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈరోజు 52 వ బూత్ ఇన్‌ఛార్జి గాజుల భగత్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 21 వ వార్డు పరిధిలోని మంచినీళ్ళ గుంట ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి ఎన్డీయే కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను వివరించి, ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఏడాది పాలనలో ప్రశాంత వాతావరణంలో ప్రతీ ఒక్కరూ జీవించేలా శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తిరుపతి పార్లమెంటు సీనియర్ నాయకుడు లక్కమనేని మధుబాబు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, తిరుపతి పార్లమెంటు నాయకుడు మురళీ నాయుడు, సుబ్రహ్మణ్యం, 54 బూత్ కన్వీనర్ ఆకుల సునీత, ప్రమోద్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన టెక్నాలజీస్‌తో క్యాన్సర్‌ను జయంచవచ్చు ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ ఆంకాలజీ

## సిఎంఇ తొలి సదస్సును ఘనంగా నిర్వహన స్.వి.ఐ.సి.సి.ఎ.ర్ భాగస్వామ్యం కావడం మెరుగైన పుస్తకం పునాది




**తిరుపతి/పెన్ పవర్/ జూలై 13**

ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ ఆంకాలజీ అధ్వర్యంలో తిరుపతి స్.వి.ఐ.సి.సి.ఎ.ర్ ల్యూమినల్ జీ.ఐ కాన్సర్‌పై తొలి సిఎంఇ సదస్సు ఘనంగ నిర్వహించిన డాక్టర్లు.ఈ సదస్సు ప్రధానంగా జల్యూమినల్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ క్యాన్సర్లజ పై దృష్టి సారించింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ స్.వి.ఐ.సి.సి.ఎ.ర్ సర్జికల్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో, ఆ సంస్థ వైద్యనిర్వహణ దర్శకుడు , సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రసాంత్ పెనుమడు గారి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. డా. ప్రసాంత్ పెనుమడు మాట్లాడుతూ, "ల్యూమినల్ జీ ఐ మాలిగ్నెన్సీలపై స్.వి.ఐ.సి.సి.ఎ.ర్ నువ్వు కలిసి నిర్వహించడం గర్వకారణం. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది పాల్గొన్నందుకు ఆనందంగా ఉంది. అత్యాధునిక పద్ధతులు, మల్టీడిసిప్లినరీ ట్రీట్మెంట్, కొత్త శస్త్రచికిత్సా విధానాలను చర్చించడం ద్వారా మన ప్రాంతంలో క్యాన్సర్ బాధితులకు మెరుగైన ఫలితాలు అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. అంతేకాకుండా ఈ సీఎంఇ సదస్సు సర్జికల్ ఆంకాలజీ రంగంలో ప్రత్యేక విద్య, వృత్తిపరమైన అభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్‌లో ఒక ముఖ్య అడుగు అని చెప్పవచ్చు. డా. ప్రసాంత్ పెనుమడు నేతృత్వంలోని ఆధునిక చికిత్సలు, పరిశోధన, అవగాహన కార్యక్రమాల ద్వారా క్యాన్సర్ చికిత్సా రంగాన్ని ముందుకు తీసుకెళ్తోంది.తిరుమల తిరుపతి దేవస్థానాల భాగస్వామ్యంతో ఏర్పడిన అత్యాధునిక క్యాన్సర్ ఆసుపత్రి. అత్యాధునిక డయాగ్నోస్టిక్స్, మెడికల్, సర్జికల్ ఆంకాలజీ, రేడియోథెరపీ, ప్యాలియేటివ్ కేర్ సేవలు అందించడం ద్వారా ప్రతి ఒక్కరికీ సమగ్ర మరియు అందుబాటులో ఉండే క్యాన్సర్ చికిత్సను అందించడం ఈ సంస్థ యొక్క లక్ష్యం. ఏపీ ఏఎస్ఓ, సీఎంఇ ప్రారంభోత్సవా సమావేశానికి ముఖ్య అతిథులుగా డా.టి. సుబ్రమణ్యేశ్వర్ రావు (బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్), డా. శరద్ దేశాయ్ (అధ్యక్షుడు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ ఆంకాలజీ), డా. రుద్ర ప్రసాద్ ఆచార్య ( ఐఏఎస్ఓ )కార్యదర్శి, వెంకటేశ్వర క్యాన్సర్ హాస్పిటల్, గుర్గావ్), డా. నరేంద్ర హులికల్ ( (ఏపిఏఎస్ఓ) అధ్యక్షుడు మరియు సర్జికల్ ఆంకాలజీ హెడ్, స్విమ్స్, తిరుపతి), డా. మురళీ కృష్ణ వోనా (మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, విశాఖపట్నం), డా. ఎం. జి. నాగకిషోర్ (ఓమెగా హాస్పిటల్, గుంటూరు), డా. ఈ. హరికృష్ణ ( శ్రీ (ఎస్వి ఆర్ ఆర్ జి హెచ్) తిరుపతి తదితర అధికారులు డాక్టర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

### పిల్లల బంగారు భవిష్యత్తు కోసం..

# బడివైపు ఒక అడుగు

**లక్ష్యం ఉంటే పేదరికం చదువుకు అడ్డు కాదు**

**తల్లికి వందనం గొప్ప పథకం**

**ఎమ్మెల్యే కందుల సతీమణి వసంత లక్ష్మి**







**మార్కాపురం ఆర్సి ఇన్చార్జి జూలై 13**

పిల్లల బంగారు భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాటుపడుతున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఏడవ వార్డులో తల్లికి వందనం పొందిన లబ్ధిదారులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వసంత లక్ష్మి మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదు అని,ప్రతి విద్యార్థి పాఠశాలకు రావాలనే ఉద్దేశంతో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లుల అకౌంట్లో డబ్బు జామ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి అనేదే తల్లికి వందనం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యావ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుడుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులను జమ చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిది అని తెలిపారు. త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కూడా తమ పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వారి పిల్లల పురోగతిని తెలుసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఫ్లెక్సీకి మహిళలు పాలాభిషేకం చేశారు. వార్డులోని మహిళలు కేకును కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డులోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తల్లికి వంధనం లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపిక



**గిద్దలూరు పెన్ పవర్ జులై 13**

గిద్దలూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పొదిలికొండ పల్లెలో చదువుతున్న షేక్ రిహానా నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైంది. గత సంవత్సరం 8.వ తరగతి చదువుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష వ్రాయడానికి హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొ్రి.పిచ్చయ్య గైడెన్స్ , ఆర్థిక సహాయంతో అందించారు . ఈ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్, పరీక్ష ఫీజులను తదితర విషయాలను హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ పిచ్చయ్య ఆర్థిక సహకారం అందించారు. 10 మంది విద్యార్థులను పరీక్షకు ప్రిపేర్ చేశారు. పాఠశాల మ్యాథ్స్ టీచర్ ధనార్జున రెడ్డి, సైన్స్ టీచర్లు వరలక్ష్మి, రమాదేవి, ఇంగ్లీష్ టీచర్ నాగరాజు, సోషల్ ప్రమీల తదితరులు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ స్కాలర్షిప్ ఎంపికైన షేక్ రిహానను పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుబ్బారెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.

# గురుకులంలో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 13**

వెలిగొండ డా బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మిగిలి ఉన్న ఖాళీలు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఇబ్రహీం ఒక ప్రకటన ద్వారా తెలియచేసారు.గురుకుల పాఠశాల నందు 5వ తరగతి,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి, బైపీసి నందు ఎస్సి కేటగిరిలో అభ్యర్థులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆధార్ కార్డుతో వెలుగొండ గురుకుల పాఠశాలను సందర్శించాలని పూర్తి వివరాలను తెలియజేస్తామని ప్రిన్సిపాల్ ఇబ్రహీం తెలియచేసారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# పేద కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జూలై 13 :**
శ్రీకాళహస్తిలోని 20 వ వార్డు ఎన్టీఆర్ నగర్కు చెందిన దేవరాజు బ్రెయిన్ స్టోక్తో మరణించారు. కూలి పనిచేసుకొని జీవనం సాగించే ఇతనికి భార్య, కుమార్తె ఉన్నారు. ఇతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉంది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఎన్టీఆర్ నగర్ వార్డ్ ఇన్చార్జ్ నెమల్లూరు బుజ్జి ద్వారా 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.




## అర్ధరాత్రి దాటుతున్న జిల్లా, రాష్ట్రాలు.
## చోద్యం చూస్తున్న అధికారులు

**కావలి పెన్ పవర్ - (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 13**
కావలి లో రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. వాహనాల్లో టన్నులు కొద్ది రేషన్ బియ్యం అర్ధరాత్రులు జిల్లాలు, రాష్ట్రాలు దాటుతున్నాయి. నిఘా ఉంచి దాడులు చేయాలన్నా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. భారీగా పేదల బియ్యం అక్రమార్కులు నుంచి రాష్ట్రాలు దాటిపోయినట్లు తెలుస్తుంది. అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులకు ఈవ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంది . తక్కువ ధరకు కొని ఇతర ప్రాంతాలకు తరలించి పేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యం కొన్ని రేషన్ షాపు నుంచి నేరుగా అక్రమార్కులు చెంతకు చేరుతున్నాయి. ఈ క్రమంలో భారీ ఎత్తున అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలుస్తోంది . నిఘా ఉంచాల్సిన అధికారులు ఎప్పుడో ఒకసారి వచ్చి చుట్టం చూపుగా పైపైన తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. సంబంధింత అధికారులకు సమాచారం ఇచ్చిన సమయాల్లో మాత్రమే మమా అనిపిస్తున్నారు. అధికారులు తనిఖీ లేకపోవడంతో తరలింపుదారులు యదేచ్ఛగా తమ పని దర్జాగా కానిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే...



పేదవాడు కడుపునిండా అన్నం తినాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్నీ కావలిలో కొందరు వ్యాపారులు రాబందుల్లా కజెచేస్తున్నారు. పేదల కోసం ప్రభుత్వం ఇస్తున్న బియ్యాన్ని కార్డుదారుల వద్దనే రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఓ చోట నిల్వ ఉంచి రాత్రి వేళల్లో జిల్లాలు రాష్ట్రాలు దాటిస్తున్నారు అక్కడ కొందరు అక్రమార్కులు అక్రమంగా పాలిష్ పట్టించి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని అక్రమార్కులు తమ జేబులు నింపుకుంటున్నారని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కొన్ని నెలల క్రితం సాక్షాత్తు తాహసిల్దార్ పి. శ్రావణ్ కుమార్ అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని ప్రభుత్వానికి అప్పజెప్పారు. అయినా అక్రమార్కుల్లో నేటికీ ఏటువంటి మార్పు లేదు. ఏ మాత్రం తగ్గకుండా అక్రమ బియ్యం వ్యాపారం చేస్తూనే ఉన్నారు. ఈ రేషన్ బియ్యం దందాను నియంత్రించడంలో ఎన్ఫోర్స్మెంట్ ,రెవెన్యూ, యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని చెప్పాలి . ఇప్పటికైనా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తే..అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయవచ్చు.ఏది ఏమైనా కావలి కేంద్రంగా జరుగుతున్న అక్రమ రేషన్ మాఫియా పై ఉన్నతాధికారులు రంగంలో దిగి పేదల బియ్యం పక్కదారి పట్టకుండా, రాష్ట్రాలు దాటకుండా అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మరెన్ని పూర్తి వివరాలతో ఎపిసోడ్ - 2
రేపటి పెన్ పవర్ దినపత్రికలో....

# బస్టాండ్ పరిసరాల్లో అకస్మాత్తు తనిఖీలు
# నిర్వహించిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**తిరుపతి/పెన్ పవర్ జూలై 13**



తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు రాత్రి సమయంలో తిరుపతి నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు జరిపి అక్కడి పరిస్థితులను స్వయంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ బస్టాండ్ సమీపంలోని ప్రజలతో నేరుగా సంభాషించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల దర్శనార్థంగా వస్తున్న భక్తులకు ఇక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయో, ఎవరు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారా అన్న విషయాలను కూడా వివరంగా తెలుసుకున్నారు. ట్రావెల్స్ నిర్వాహకులను పిలిపించి, ప్రజలకు అసౌకర్యంగా ఉండే రీతిలో వాహనాలను పార్క్ చేయవద్దని గట్టిగా ఆదేశించారు. బస్టాండ్ ప్రాంతంలో షాపుల యజమానులతో మాట్లాడి, ట్రాఫిక్, భద్రతలపై సూచనలు చేశారు. అలాగే ఆటో డ్రైవర్లతో సమావేశమై డిజిటల్ మీటర్ల వినియోగంపై సమాచారాన్ని సేకరించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలి అని సూచించిన ఎస్పీ, ఎవరు అసభ్యంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్టాండ్ పరిసరాల్లోని సీసీ కెమెరాల పనితీరు గురించి డీఎస్పీ నుంచి వివరాలు అడిగి తెలుసుకుని, అవి సక్రమంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ తనిఖీల అనంతరం ఎస్పీ తిమ్మినాయుడుపాలెం ఎస్సీ కాలనీలోని ప్రజలతో కూడా సమావేశమయ్యారు. శాంతి భద్రతలపై ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అడిగి తెలుసుకున్నారు. అక్కడి స్థానికులు మాట్లాడుతూ, డ్రోన్ కెమెరా ఏర్పాటుతో తమ పిల్లలు తొమ్మిదిన్నరలకల్లా ఇంటికి వచ్చేస్తున్నారు అని తెలిపారు. మద్యం సేవకులు, గంజాయి వాడకులు తగ్గుముఖం పట్టారని పేర్కొన్నారు. “మీరు చెడు మార్గం నుంచి మంచి మార్గం వైపు మళ్లితే, మీ పిల్లలు కూడా అదే మార్గంలో ఎదుగుతారు. మీలో మార్పు వచ్చినప్పుడే మీ కుటుంబాల్లో మార్పు వస్తుంది” అని ఎస్పీ స్థానికులకు బోధించారు. “డ్రోన్ ఎస్పీ”గా మీరెప్పటికీ గుర్తుండిపోతారు అని పలువురు స్థానికులు ఆయనపై ప్రశంసలు కురిపించారు.

# కారు టైరు పేలి బోల్తాపడి దగ్ధం



**చిత్తూరుజిల్లా పెన్ పవర్ జులై 13**
చెన్నై బెంగళూరు జాతీయ రహదారి చిత్తూరుజిల్లా బంగారుపాళ్యం సమీపాన లక్ష్మీదాబా దగ్గర మారుతి ఈకో వ్యాను దగ్ధం అయింది. కాంచీపురానికి చెందిన ఒకే కుటుంబంలోని వ్యక్తులు ప్రయాణిస్తున్న కారు లక్ష్మీదాబా సమీపాన టైర్ పేలడంతో అప్సెట్ అయ్యి కారులో నుంచి మంటలు చెలరేగాయి. కారులో ప్రయాణిస్తున్న 6మందిలో కారు డ్రైవర్ కు స్వల్పగాయాలు, ఒక మహిళకు చేయి విరగడంతో మిగతా నలుగురికి ఎలాంటి గాయాలు లేవు.సమాచారం అందుకున్న బంగారు పాళ్యం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ కేసును బంగారుపాళ్యం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బారసాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**కావలి పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) జులై 13**
కావలి పట్టణానికి చెందిన గాదంశెట్టి మధుసూదన్ రావు- వెంకట శైలజ కూతురు బిడ్డ సిరాజ్ - చరిత్ర కుమార్తె వారి బారసాల, నామకరణ కార్యక్రమం కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కల్యాణమండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పోట్లూరి శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టవతి వాసు, బుర్ర శ్రీధర్ రెడ్డి,తిరివీది ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కరిష్ట్ స్థలంపై కబ్జాదారుల కన్ను

## మా స్థలాన్ని కాపాడాలని విన్నపం....

**సీతారామపురం**
సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి హరిజనవాడకు చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధకుడు అంబేద్కరిస్ట్ బొగ్గవరపు రత్నం కు సంబంధించిన 4 సెంట్లు స్థలంపై అదే గ్రామానికి చెందిన కట్ట వందనం అనే వ్యక్తి ఆయన సన్నిహితులు ఆక్రమించేందుకు సిద్ధమయ్యే నేపథ్యం లో భాగంగా ఆదివారం ఆ స్థలం వద్దకు వచ్చి స్థల యజమానులపై దౌర్జన్యానికి దిగాడని స్థల అనుభవధారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. 2002 వ సంవత్సరంలో అయ్యవారిపల్లి లోని సర్వేనెంబర్ 7లో ఉన్న 4 సెంట్ల స్థలాన్ని ప్రభుత్వం బొగ్గవరపు రత్నంకు కేటాయించడం జరిగిందనీ, ఎటువంటి ఆధారాలు లేకపోయినా కట్ట వందనం అనే వ్యక్తి ఆ స్థలంపై కన్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. అంతేకాకుండా స్థల అనుభవదారుడు అయిన బోగ్గవరపు రత్నం ఇదివరకే తనకు ప్రభుత్వం కేటాయించిన 4 సెంట్ల స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, గ్రామానికి ఉపయోగపడేలా ఏదైనా కమ్యూనిటీ హాలు లేదా అంబేద్కర్ భవనం సముదాయాలకు వినియోగించడానికి స్థలాన్ని ఇచ్చేటట్లుగా గతంలో పలు సమావేశాల్లో ప్రకటించినట్లు ఆయన తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా భవిష్యత్తులో నిర్మించబోయే అంబేద్కర్ భవనం కోసం ఇచ్చిన స్థలం పై అక్రమార్కుల దౌర్జన్యాన్ని అణచివేస్తూ మండల రెవెన్యూ సిబ్బంది చొరవ తీసుకొని పూర్తి దర్యాప్తు చేసి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని స్థల అనుభవదారుడు బొగ్గవరపు రత్నం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశాడు.







# నిరంతర ప్రజా సేవకుడు ఎమ్మెల్యే ఏలూరి

**- జన జాతరలా ఏలూరి ఉచిత మెగా కంటి వైద్య శిబిరం - వైఆర్ హైస్కూల్లో శిబిరానికి తరలివచ్చిన ప్రజలు**

**- 813 మంది హాజరు, 350 మందికి శస్త్రచికిత్సకు రిఫర్ - లక్ష మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలే లక్ష్యం**















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 13**

పర్చూరు వై ఆర్ హైస్కూల్లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం జన జాతరను తలపించింది. ఆదివారం నోవా అగ్రి గ్రూప్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ఉదయం 8 గంటల నుంచే పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో క్యాంపు జన సందోహంతో కిక్కిరిసింది. ఉచిత వైద్య శిబిరానికి 813 మంది హాజరు కాగా 350 మందికి శస్త్ర చికిత్సకు రిఫర్ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు క్యాంపుకు భారీ ఏర్పాట్లు చేపట్టారు. మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక షామియానాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యం భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మండల పార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్ , తెలుగుదేశం పార్టీ పర్చూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కొల్లా నరేంద్ర కుమార్, రాజా లు మాట్లాడారు. లక్ష మందికి కంటి వైద్య శస్త్ర చికిత్సలే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను ప్రారంభించారన్నారు. పర్చూరు ప్రాంతంలో ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడకూడదని ప్రతి నెల నిరంతరం ఎమ్మెల్యే ఏలూరి ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరంతర ప్రజా సేవకుడిగా ప్రజలకు వైద్యం అందిస్తూ వైద్య ప్రదాతగా నిలుస్తున్నారని కొనియాడారు. రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రతినిత్యం ప్రజల కోసం ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువయ్యాడని కొనియాడారు. ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి చేస్తున్న సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. రాజకీయాలకు రాకముందు నుంచి నిరంతరం ప్రజాసేవకు అంకితమై ప్రజల మదిలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజేతగా నిలిచారని, ప్రతినిత్యం ప్రజలు రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పొగాకు రైతుల కోసం గత మూడు నెలలుగా అహర్నిశలు శ్రమిస్తూ రైతాంగానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగులపాలెం సర్పంచ్ దాసి సుధారాణి కిరణ్, ఉప సర్పంచ్ రాముడు ,పర్చూర్ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు శేఖర్ బాబు, కారుమంచి కృష్ణ, షేక్ హుస్సేన్, కాపు రవిచంద్ర, కోరిటాల సురేష్, కుల్ల శ్రీనివాసరావు, కొల్లారామయ్య, కృష్ణ అప్పలనేని నరేంద్ర, వెంకట్ , శ్రీరామ్ సుబ్బారావు, శ్రీధర్, ఆంజనేయులు, కృష్ణ, ఖాజావలి ,నాగులపాలెం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు సురేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తిరునాళ్ళ ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్





**గిద్దలూరు పెన్ పవర్ జులై 13**

రాచర్ల మండలం, ఆకవీడు లో జరిగిన గంగమ్మ తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని ఆలయంలో గంగమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణ కిషోర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు పోలేరమ్మ తిరునాళ్ళ లో కృష్ణ కిషోర్ గిద్దలూరు మండలం, బ్రాహ్మణపల్లె లో జరిగిన పోలేరమ్మ తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, గ్రామస్తులు కృష్ణ కిషోర్ కు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కర్నాటి రామ సుబ్బారెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాలఈశ్వరయ్య, నంది శ్రీను, అంబవరం శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాడ మాస సారే ఉత్సవం




**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 13**

మండల పరిధిలోని వెంగనగుంట గ్రామంలో గల ఎస్సీ కాలనీ నందు వెలసిన శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి కి సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం ఆషాడ మాస సారే ఉత్సవం ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీరెలు,జాకెట్లు, గాజులు, పూలు, పండ్లు, పూలు, తాంబూలాలతో మేళ తాళాల మధ్య ఆషాడ మాస సారె సమర్పించి అమ్మవారికి పూజలు నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఖండ ధర్మప్రచారక్ అచ్యుతరావు పాల్గొని మాట్లాడుతూ ఈ ఆషాడమాసంలో వాతావరణ మార్పుల కారణంగా ఇంటిల్లపాది సుఖసంతోషాలతో ఆరోగ్యం బాగుండాలని, వ్యవసాయ పనులకు అనుకూల సమయం కనుక పాడిపంటలు బాగా అభివృద్ధి చెందాలని గ్రామ దేవతకు ఆషాడం సారే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు ఆలయ అర్చకులు బొబ్బా రామకృష్ణ మాట్లాడుతూ పంచాంగం ప్రకారం తెలుగు నెలల్లో ప్రతి నెలకు ఒక్కొక్క విశిష్టత ఉందని అందులో ఆషాడ మాసంలో అమ్మవారికి సారే, వివిధ రకాల పూజలు చేయడం వలన శుభ ఫలితాలు వస్తాయని,ఈ మాసానికి దైవ బలం ఎక్కువని ఈ మాసంలో మంత్రోచ్ఛారణ చేయడం వలన కుటుంబం అభివృద్ధి చెందుతుందని, పలు రకాల దోషాలకి హోమాలు ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమానికి మండల సహ కన్వీనర్ బొబ్బా నారాయణస్వామి, మండల మహిళా సహ కన్వీనర్ గుంటక మహాలక్ష్మి,మాతాజీ, దారాశ్యామల, గ్రామ ధార్మిక సమితి సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెడ కాసిం స్వామి పీర్ల పండుగ లడ్డు వేలం పాట నిర్వహణ

**వేలంపాటలో పాల్గొని 28,000 రూపాయలకు స్వామివారి లడ్డును దక్కించుకున్న ఇర్రి మధు.**

**మధును అభినందించిన పీర్ల చావిడి కమిటీ సభ్యులు.**



**కొమరోలు పెన్ పవర్ జులై 13**

కొమరోలు మండలం బాదినేని పల్లెలోని రెడ కాసిం స్వాముల వారి పీర్ల పండుగ సందర్భంగా ఆదివారం స్వామివారి లడ్డుకు వేలంపాట నిర్వహించారు. సదరు వేలంపాటలో అనేకమంది భక్తులు పాల్గొనగా, ఇర్రి మధు (పోరుమామిళ్ల) అనే యువకుడు 28,000 రూపాయల పాట పాడి స్వామి వారి లడ్డును కైవశం చేసుకున్నాడు. ఆ మేరకు ఆ గ్రామస్తులు, పలువురు భక్తులు, పీర్లచావిడి కమిటీ సభ్యులు మధును అభినందిస్తూ, సన్మానం చేసి లడ్డు ప్రసాదాన్ని మంగళ వాయిద్యాలతో మధు ఇంటికి చేర్చారు. స్వామి వారి లడ్డు తనకు లభించడం తన అదృష్టంగా, రెడ ఖాసీం స్వామి ఆశీస్సులుగా భావిస్తున్నానని మధు తెలిపాడు.

# భక్తిశ్రద్ధలతో గోపూజ, అభిషేకం





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 13**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం నందు స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివారి అభిషేక విగ్రహానికి ఆదివారం గోపూజ, అభిషేకం అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం, ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు పూజా కార్యక్రమాలలో శ్రీ నారాయణస్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్రనామాలతో ఆశీర్వదించి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో కొమ్మినేని వెంకట్రావు, చావా చంద్రశేఖర్ భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

**అటవీ హక్కుల చట్ట ప్రకారం ఎస్టిలకు భూములను అప్పగించాలి -యస్ కె వై పెద్ద మస్తాన్**

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 13**



మండలంలోని పిల్లిపల్లె గ్రామంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి జయంపు తిరుపతయ్య అధ్యక్షతన ఆదివారం కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు సమావేశంలో మండల సిపిఐ ప్రధాన కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని సిపిఐ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎన్నో దశాబ్దాలుగా నివసిస్తూ, పూర్వికుల నుండి సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఎస్టీ కాలనీ వాసులకు ఇప్పటికీ పక్కా హక్కులు లేకపోవడంతో జీవనోపాధి కొరకు అనేక ప్రాంతాలకు వలసలు వెళ్తూ ఆనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పూర్వికులు సాగు చేసుకుంటున్న అటవీ భూములను సాగు చేసుకొని జీవనం కొనసాగించే వారని, ఫారెస్ట్ అధికారులు ఆ భూముల్లోకి వచ్చి సాగు చేసుకోవద్దని ఆ భూములోనికి వెళ్ళటానికి వీలులేదని, సాగు చేసుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారని ప్రభుత్వం వెంటనే మెట్ట ప్రాంతమైన పిల్లిపల్లె ఎస్టిలు ఎన్నో సంవత్సరాల నుండి సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న ఆటవి భూములను పిల్లి పల్లె ఎస్టి యానాదులకు ఆటవి హక్కుల చట్టం ప్రకారం భూములను వారి పేర్లతో రిజిస్టర్ చేసి పట్టాలు జారీచేయాలని ప్రభుత్వాన్ని కోరారు భారత కమ్యూనిష్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా సామాన్యుల రైతుల కొరకు ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ఎంతో మంది క్రామేడ్లు ప్రాణ త్యాగాలు చేసారని గుర్తు చేసారు. మేధావులు రైతులు ప్రజలు యువకులు ఆగష్టు 23న ఒంగోలులో నిర్వహించబోయే భారి ర్యాలీ, బహిరంగసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల జాయింటు కార్యదర్శి యస్ కే మౌ లాలి, జె.అల్లూరయ్య, పొలయ్య, బాపట్ల సుబ్బయ్య,గాయపు మునేయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం అన్ని విధాలా సాధ్యం

**మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి స్పష్టం**





**పొదిలి, పెన్ పవర్, జూలై 13**

రాష్ట్రంలోనే చంద్రబాబు ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం అన్ని విధాల సాధ్యపడుతుందని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు ఆదివారం నాడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని ఈగల పాడు, చిదంబరంపల్లి, గొల్లపల్లి, సూదన గుంట, గురు పాడు, అక్కచెరువు గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు అనంతరం చిదంబరంపల్లిలో ఇటీవల అనారోగ్యానికి గురైన ఎం నారాయణరెడ్డిని ఆయన పరామర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు అలాగే ఏడాదిపాటు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఇంటింటికి తిరిగి వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బూచేపల్లి కమలాకర్ రెడ్డి వర్ధంతి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా

**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 13**

ప్రకాశం జిల్లా వైయస్సార్ సిపి అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సోదరుడు దివంగత కమలాకర్ రెడ్డి 12వ వర్ధంతి చీమకుర్తిలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# అన్నదాత సుఖీభవ కోసం రైతు సేవా కేంద్రాలను సంప్రదించండి

పెన్ పవర్ కారంపూడి జూలైవ 13



పోట్ల నరసింహారావు, మండల వ్యవసాయ అధికారి ప్రభుత్వం వారు రైతులకు అందించే అన్నదాత సుఖీభవ పథకం ను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోని లబ్దిపొందాలని మండల వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు తెలిపారు. అర్హులైన రైతులందరి జాబితాలు ప్రతి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఉన్నాయని, జాబితాలలో పేరు లేని రైతులు వెంటనే మీ గ్రామ వ్యవసాయ/ఉద్యాన సహాయకులను సంప్రదించి వెంటనే ధరఖాస్తు చేసుకోవాలిని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.. రైతులందరూ త్వరితగతిన స్పందించి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వ వారు ఇచ్చే రూ. 20,000 వేలు లబ్దిపొంది, వాటిని వ్యవసాయ పంటల సాగు అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

# పేర్ని నాన్ని..నోరు అదుపులో పెట్టుకో

**కొల్లు కుటుంబం గురించి**
**తప్పుగా మాట్లాడితే తాట తీస్తాం**
**గత ఐదేళ్ల రాష్ట్రాన్ని**
**జగన్ రెడ్డి అధోగతిపాలు చేశాడు**
**మూడు తరాల రాజకీయ జీవితంలో**
**ఎవరికైనా పట్టెడన్నం పెట్టావా?**
**సేవా కార్యక్రమాలతో పేదల ఆకలి**
**తీరుస్తున్న ఘనత కొల్లు కుటుంబానిది**
**వైసీపీ నేతల వ్యాఖ్యలపై**
**మచిలీపట్నం టీడీపీ నేతల ఫైర్**







మచిలీపట్నం (పెన్ పవర్) జూలై 13

కొల్లు కుటుంబం గురించి అడ్డగోలుగా మాట్లాడినా.. మాట్లాడించినా క్షమించేది లేదని మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల వ్యాఖ్యల్ని ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఉంటూ రౌడీల్లా వ్యవహరిస్తున్న పేర్ని నాని, పేర్ని కిట్టూకి ప్రజలు చీకొట్టినా ఇంకా సిగ్గురాలేదన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఖాజా మాట్లాడుతూ... చీకట్లో కన్ను కొడితే ఏసేయాలి, తెల్లవారితే వెళ్లి పరామర్శించాలి అన్న వ్యాఖ్యలపై ఆర్ పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినందుకు మమ్మల్ని విమర్శిస్తున్నారు. కొల్లు రవీంద్రను అడ్డం పెట్టుకుని కోట్లు సంపాదించామని చెబుతున్న వారు రూ.50 లక్షలు ఇచ్చి కోట్ల ఆస్తి తీసుకోవాలి. నాకు కొల్లు రవీంద్ర సీటు ఇవ్వలేదనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా.

**నేను ఎన్నికల్లో పోటీ చేస్తే డిస్క్వాలిఫై చేయించింది పేర్ని నాన్ని కాదా?**

దీనిపై చర్చకు సిద్ధమా? ఖాజా పోటీ చేసి గెలిస్తే.. నేను ఏం చేస్తానో తెలిసే నన్ను డిస్ క్వాలిఫై చేశారు. ఆ రోజు నన్ను డిస్ క్వాలిఫై చేసినా.. నా మనిషిని గెలిపించుకున్నాను. ఈ విషయంలో నేను బీసీ కాదని లాయర్లతో కోర్టులో కేసు వేయించి, డిస్ క్వాలిఫై చేయించారు. పెద్ద, చిన్న సన్నాసులు గత ఐదేళ్లు చేసిన అరాచకాలు, దొంగ వ్యాపారాలు, అరాచకాలను బయటపెట్టాలంటే క్షణం కూడా ఎక్కువేనని గుర్తుంచుకో. కొల్లు రవీంద్ర సొంత డబ్బుతో రాములోరి గుడి కట్టాడు. అనేకానేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కొల్లు రవీంద్ర దంపతులు సొంత డబ్బులతో సేవ చేస్తుంటే ఎందుకీ కడుపుమంట? మూడు తరాలుగా రాజకీయాల్లో ఉన్న పేర్ని నాని కుటుంబం ఎవరికైనా పట్టెడు అన్నం పెట్టారా? స్కాప్ అంటే ఎందుకింత ఉలికిపడుతున్నారని నిలదీశారు. ఏఎంసీ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. రప్పా రప్పా అంటున్న పేర్ని నాని అండ్ కో.. మేము కూడా అదే విధంగా వ్యవహరిస్తే మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలి. మా నాయకుడంత తోపు లేరంటున్న పేర్ని నాన్ని బ్రతుకంతా చీకటి రాజకీయం తప్ప ఇంకేమీ లేదు. మూడు తరాలుగా మీ కుటుంబం చేస్తున్నది చీకటి వ్యాపారమే కదా. కన్ను కొట్టావ్.. గోదాము కట్టావ్. కన్ను కొట్టావ్.. బియ్యం కొట్టేశావ్. కన్నుకొట్టావ్.. ప్రభుత్వ భూముల్లో పార్టీ కార్యాలయం కట్టావు. కన్ను కొట్టావు.. మచిలీపట్నం మొత్తాన్ని దోచుకున్నావ్. మచిలీపట్నం పోర్టు ప్రజలు పోరాడి తెచ్చుకున్నది. దాన్ని నీ ఖాతాలో వేసుకోవడానికి సిగ్గుపడాలి. చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టుకు మళ్లీ మళ్లీ శంకుస్థాపనలు చేయడం తప్ప సాధించిందేమీ లేదు. కొల్లు రవీంద్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుతో పోరాడి పోర్టు పనుల్ని ప్రారంభించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి కనీసం తట్టడు మట్టి అయినా వేశారా? కల్తీ మద్యం, గంజాయి అమ్మకాలతో ప్రజల ప్రాణాలు తీసిన దుర్మార్గుడు పేర్ని నాని. గత ఐదేళ్లు మా ఇంటి ముందు పోలీసుల్ని పెట్టి నిర్బంధించారు. కానీ మేం అలా కాదు. మీరు స్వేచ్ఛగా తిరగండని వదిలేశాం. చివరికి ప్రజలకు కావాల్సిన సదుపాయాల గురించి పోరాడే అవకాశం మీకు ఇచ్చాం. పరామర్శల పేరుతో రోడ్డెక్కి మనుషుల్ని తొక్కించడం, కష్టబడి పండించిన పంటను తొక్కించడం తప్ప సాధించిందేంటి? పేర్ని నాని లాంటి రాజకీయ వేశ్యల్ని ప్రజలు తరిమికొట్టబోతున్నారు. మాట తీరు మార్చుకో.. పద్దతి మార్చుకో. పేదల కడుపునింపుతున్న కొల్లు నీలిమ గురించి తేడాగా మాట్లాడితే బందరు నుండి తరిమికొడతామని హెచ్చరించారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ పంచపరవాల కాశీవిశ్వనాథం మాట్లాడుతూ... గత ఐదేళ్లు మీరు చేసిన అరాచకాలను బయటపెడితే మీ తల ఎక్కడ పెట్టుకుంటావ్ పేర్ని నానీ? గుడివాడలో పార్టీ సభ పేరుతో కులాల మధ్య కుంపట్లు రాజేసేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. పదవుల కోసం, రాజకీయం కోసం రాష్ట్రాన్ని నాశనం చేయాలనుకోవడం దుర్మార్గం. ప్రజలు ఈడ్చి కొట్టినా ఇంకా సిగ్గురాలేదా? ఆది నుండి వ్యాపారాలు చేసుకుంటూ, ఆ సొమ్ముతో పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిపై నిందలు వేయడానికి పేర్ని నాని సిగ్గుపడాలి. పేదల బియ్యం బొక్కి తిన్నావు. దొంగ పట్టాల పేరుతో కోట్లు దోచుకున్నావు. రప్పా రప్పా అంటున్న పేర్ని నానీ.. తెలుగుదేశం పార్టీ నాయకులు తలచుకుంటే మీ పరిస్థితి ఏంటి? కొల్లు రవీంద్ర గురించి గానీ, వారి కుటుంబం గురించి గానీ తప్పుగా మాట్లాడితే బడిత పూజ తప్పదన్నారు. టీడీపీ నాయకులు మధు మాట్లాడుతూ.. ప్రజల్ని రెచ్చగొట్టి రాష్ట్రంలో అశాంతి రేకెత్తించేలా వ్యవహరించిన పేర్ని నానికి సిగ్గుందా? తండ్రేమో చీకట్లో కన్నుకొడితే రప్పారప్పాలాడించాలి అంటాడు. మరోవైపు.. కులాల మధ్య గొడవలు సృష్టించాలని ప్రయత్నించాడు. ఇలాంటి నీచమైన వ్యక్తి రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా? బీసీలంతా తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారు. తెలుగుదేశం పార్టీతోనే ఉంటారనే విషయం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

## కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: వైసీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 13 :

కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును వారికి వివరించాలని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలి అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు అమలు చేయలేని హామీలను బాండ్ల రూపంలో ఇచ్చి, నేటికీ వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 13వ వార్డు కౌన్సిలర్ షేక్ మీరాబి ఆధ్వర్యంలో జరిగిన 13వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పట్టణ అధ్యక్షులు షేక్ దరియావలి పాల్గొన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను వైఎస్సార్‌సీపీ శ్రేణులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అమలు కాని హామీలు ఇవ్వడంతో పాటు, కక్షపూరితంగా నిబంధనల పేరుతో పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని దరియావలి అసహనం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేసే అరాచకాలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, చంద్రబాబు చేసిన మోసాన్ని వివరిద్దామని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదరణ కోల్పోలేదని, మాజీమంత్రి విడదల రజనీ ఆధ్వర్యంలో "బాబు షూరిటీ మోసం - గ్యారంటీ" కార్యక్రమాన్ని విజయవంతం చేసి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తమ బలాన్ని చాటాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలుపై ధైర్యంగా ప్రజాభిప్రాయం తెలుసుకునే ఏకైక నాయకుడు చంద్రబాబే : ప్రత్తిపాటి

*ప్రభుత్వ పథకాలు.. పాలనపై ప్రజల అభిప్రాయం తెలుసుకొని, అధికారులకు..మాకు సూచనలిచ్చే మంచి ముఖ్యమంత్రి : ప్రత్తిపాటి.*

*అర్హులైన వారందరికీ పథకాలు అందాలి... ఎవరికైనా అన్యాయం జరిగితే అధికారులే బాధ్యులు : ప్రత్తిపాటి.*

*22, 08, 20,18 వార్డుల్లో ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రజలతో మమేకమైన ప్రత్తిపాటి.*







చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 13

చిలకలూరిపేట: ఇళ్లు లేనివారు లేవని బాధపడుతుంటే, ప్రభుత్వమిచ్చిన ఇళ్లలో ఉండకుండా వాటిని పాడు పెట్టడం సరికాదని, ప్రజలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని, తమ జీవితాలు చక్కదిద్దుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా పట్టణంలోని 22, 08, 20,18 వార్డుల్లో పర్యటించిన ప్రత్తిపాటి రూ.55లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

**తాననుకున్న విధంగా పనిచేయకపోతే చంద్రబాబు ఊరుకోరు...**

ప్రభుత్వ పథకాల అమలు.. అధికారులు, ఎమ్మెల్యేలమైన మా పనితీరుపై నేరుగా ముఖ్యమంత్రి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారని, అలా గతంలో జగన్ చేశాడా అని ప్రత్తిపాటి ప్రజలను ప్రశ్నించారు. జగన్ ఏమీ చేయలేదు కాబట్టే..అడగలేదని, అలా అడిగే ధైర్యం ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందని, ఎవరూ పనిచేయకపోయినా, ఆయన అనుకున్న విధంగా ప్రజల్ని సంతృప్తి పరచకపోయినా ముఖ్యమంత్రి ఊరుకోరని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ ఇంట్లో కూర్చొని దొంగబటన్లు నొక్కి ప్రజల్ని మోసగించాడని, చంద్రబాబు నేరుగా ప్రజలవద్దకు వెళ్లి ఏంకావాలో చెప్పండని అడుగుతున్నారని, పనిచేసే నాయకుడికి .. చేయని నాయకుడికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు.

**ప్రభుత్వ పథకాల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...**

ప్రభుత్వం కట్టించిన ఇళ్లలో నివాసముండకుండా.. వాటిని నిరుపయోగంగా ఉంచడం మంచిదికాదన్న ప్రత్తిపాటి, ఇళ్లు పొందిన వారు వీలైనంత త్వరగా గృహప్రవేశాలు చేయాలన్నారు. అర్హులైన వారికి పథకాలు అందించడంతో పాటు.. ఆ పథకాల్ని వారు సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది..అధికారులేదనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తాగునీటి సమస్య పరిష్కరించామని, ఇంకా ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలుంటే త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. ఐటీ రిటర్న్లు వల్ల తన మనవరాలికి తల్లికి వందనం సాయం అందలేదన్న మహిళ విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి... సమస్య పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రజలు కోరిన విధంగా వార్డుల్లోని రోడ్లు.. డ్రైనేజ్ లనిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గంలో 9800 పేద కుటుంబాల్ని పీ-4కింద ఎంపిక చేశారని, ఆ కుటుంబాలను అన్నివిధాల పైకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, బీజేపీ నాయకులు జయ రామీ రెడ్డి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, అరెకట్ల కోటేశ్వరరావు, కొత్త కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, షేక్ జమాల్ భాష, గట్టినేని రమేష్, ముల్లా కరిముల్లా, కౌన్సిలర్లు కూనల ప్రమీల, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ, జంగా సుజాత, బేరింగ్ మౌలాలి వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

## - 400 మందికి పైగా వివిధ రకాల వైద్య పరీక్షలు - రూ 1.5లక్షల విలువ చేసే మందులు పంపిణీ










**బల్లికురవ పెన్ పవర్, జూలై 13**

స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో, ఆదివారం నరసరావుపేట తేజ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బల్లికురవ , గుంటుపల్లి, కొత్తపాలెం, నక్క బొక్కలపాడు, చెన్నుపల్లి , అంబడి పూడి, కొమ్మినేని వారి పాలెం, కొనిదేన, గ్రామాలకు చెందిన 400 మందికి పైగా రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామీణ ప్రాంతాలపై తనకు ఉన్న మమకారంతో తేజ నర్సింగ్ హోమ్ అధినేత బోట్ల రఘు ప్రసాద్ ప్రతిఏటా ఎంపిక చేసుకున్న గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు తానున్నానంటూ భరోసా కల్పిస్తుంటారు. ఈ వైద్య శిబిరాలలో లక్షలాది రూపాయల ఔషధాలు ఉచితంగా పంపిణీ చేయడం ఆయన ప్రత్యేకత . హస్తవాసి గల వైద్యునిగా పేరు ఉండటంతో ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే వైద్య శిబిరాలకు అధికంగా వృద్ధులు ,మహిళలు హాజరవుతుంటారు. ఆదివారం నిర్వహించిన పరీక్షలలో 300 మందికి తానొక్కడే వైద్య పరీక్షలు నిర్వహించారుఅంటేనే పల్లె ప్రజలపై ఆయనకు ఉన్న మమ కారం ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మూడు గంటలకు ముగించాలన్న శిబిరం రోగులు వస్తున్న కొద్ది సమయం పొడిగిస్తూ 5:30 గంటల వరకు కొనసాగింది. ఇంకా ఈ వైద్య శిబిరంలో ప్రసూతి వైద్య నిపుణురాలు బోట్ల పార్వతి, జనరల్ మెడిసిన్ వైద్యులు రంగతేజ, స్త్రీల వ్యాధులు, సంతాన , సాఫల్యత వైద్య నిపుణురాలు, లాప్రోస్కోపిక్ సర్జన్ శ్రావణీలు, రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు అనంతరం రోగులకు లక్షన్నర రూపాయలు విలువచేసే మందులను ఉచితంగా అందజేశారు శిబిరం ఏర్పాటుకు సహకరించిన గ్రామ పెద్దలకు డాక్టర్ బొట్ల రవి ప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేసిన ఎమ్మెల్యే





**చీరాల,పెన్ పవర్,జులై 13**

చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 46 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ 40,05,874/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ , ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ పిఏసిఎస్ చైర్మన్ కోటి మోహన్ కృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షులు తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ దేవస్థానంకు పదిన్నర టన్నుల కూరగాయలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 13**

మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద నుండి తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యాన్నదానంకు 10:30 టన్నుల కూరగాయలను ఆదివారం లారీ ద్వారా తిరుమల తిరుపతికి పంపించారు.ఈ సందర్భంగా కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ తిరుమల తిరుపతిలో జరిగే నిత్యాన్నదానంకు స్వామివారి అనుగ్రహ దాతలు కళావతి పుత్ర కాలంగి వీర వెంకట పాండురంగారావు, వారి సోదరి పెనుగొండ సుగుణ(భట్టిప్రోలు) వారు ఈ కూరగాయలను పంపించడం జరిగిందని సాయిబాబా తెలిపారు.ముందుగా దేవస్థానం వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కూరగాయల వాహనం ముందు టెంకాయలు కొట్టి వాహనాన్ని తిరుపతికి సాగనంపారు.ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మండల ధర్మచారి అరుణ కుమారి, బాలగోపాల భజన మండలి,శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి వారు గోవింద నామాలతో కోలాటాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు-అద్దెపల్లి ఆర్యవైశ్య మహిళలు సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం మానవత్వం వాటిని నరకటం దుర్మార్గం ఆళ్ళ హరి



**పెన్ పవర్, గుంటూరు, జూలై: 13**

సమస్త జీవకోటికి ఆధారమైన మొక్కలు నాటడం మానవత్వానికి నిదర్శనమైతే , వాటిని అకారణంగా నరకడం దుర్మార్గానికి పరాకాష్ట అని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. చెట్లని పెంచటాన్ని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా భావించాలని అయన కోరారు. ప్రకృతి ప్రేమికుడు మంజు నాథ ఆధ్వర్యంలో ఆదివారం నల్లచెరువు వాకింగ్ ట్రాక్ లో మొక్కలను నాటారు. రాగి , వేప , తులసి , ఉసిరి , నేరేడు లాంటి దేవతా వృక్షాలను సుమారు 60 కి పైగా నాటారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో చెట్లను ఇష్టానుసారంగా నరకడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి వాటిని కన్నబిడ్డల్లా పెంచటాన్ని సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. ప్రకృతిపై, పర్యావరణ పరిరక్షణపై ఎంతో ప్రేమతో చెట్లను పెంచటాన్ని ఒక ఉద్యమంగా చేపట్టిన మంజు నాదను ఆళ్ళ హరి ప్రత్యేకంగా అభినందించారు. టీడీపీ నగర నాయకులు శ్రీను చౌదరి మాట్లాడుతూ శారీరక రుగ్మతలకు సైతం పర్యావరణ అసతుల్యత కారణమవుతుందన్నారు. సరైన ఆక్సిజన్ అందక ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారన్నారు. . ప్రకృతిలో ఏర్పడుతున్న అలజడులకు , వైపరీత్యాలకు కారణం చెట్లను విరివిగా నరకటమేనని అయన ఆందోళన వ్యక్తం చేశారు . మొక్కలు పెరగటానికి అనువైన ప్రదేశాలను ఎంచుకొని అక్కడ మొక్కలు నాడుతూ పర్యావరణ పరిరక్షణలో తన వంతు కృషి చేస్తున్న మంజు నాథ ను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంజు నాథ మాట్లాడుతూ ఇప్పటివరకు నగరంలో కొన్ని వందల చెట్లను నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా చూసుకుంటున్నామన్నారు. ప్రధాన రహదారులు , చాకలి గుంట , కోనేరు , నల్ల చెరువు వాకింగ్ ట్రాక్ ఇలా చెట్లు పెరగటానికి ఆస్కారం ఉన్న ప్రతీ చోట మొక్కలు నాడుతున్నామన్నారు. ఈ మహోన్నతమైన యజ్ఞంలో తనకి సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ మంజునాథ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టెంట్ హౌస్ బాబు , జిమ్ రఫీ, బషీర్ ఖాన్ , సాంబశివరావు, కేదార్ , కే వీ రావ్ , ప్రసాద్ బాబు , అమ్మిశెట్టి నాగేశ్వరావు, ఖాజా , వడ్డే సుబ్బారావు , మెహబూబ్ బాషా , మిరియాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ సుపరిపాలన చేరువకావాలి -ఎమ్మెల్యే నసీర్





**పెన్ పవర్, గుంటూరు, జులై. 13**

కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండండి. పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే నసీర్ ప్రతి ఇంటికీ సుపరిపాలన చేరాలని, ఈ విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలే వారధులని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఆదివారం స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలన అందించామని, దీనిపై ప్రతి ఒక్కరికీ తెలిసేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు.కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి గడపకు తీసుకెళ్లే బాధ్యత కేడర్ దేనని స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టామని, దీని గురించి విస్తృతంగా చర్చ జరగాలని సూచించారు. మీ ప్రాంతాలలో ఏ సమస్య వచ్చినా ముందుగా నాయకుల దృష్టికి రావాలని తెలిపారు. ప్రజలు స్వయంగా తనను కలిసే ముందు నాయకుల ద్వారా తనకు సమాచారం అందాలని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే 80 శాతం పూర్తి చేశామని, దీని గురించి ప్రజలకు చెరువు కావాలని చెప్పారు. తల్లికి వందనం లబ్దిదారులు సంతోషంగా ఉన్నారని, ఇంకా ఎవరికైనా అర్హులకు అందకపోతే వెంటనే నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే నాలుగేళ్లలో గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని రోల్ మోడల్గా తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు ప్రెసిడెంట్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అన్న క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన-తూనుగుంట్ల సాయిబాబా

**భట్టిప్రోలు,పేన్ పవర్ జూలై 13**



తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిరుపేద లకు రూ 5 లకే భోజనం అందించాలనే నిర్ణయం తో రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. ఆదివారం ఈ సంద ర్భంగా సాయిబాబా మాట్లాడుతూ అందులో భాగంగానే వేమూరు శాసన సభ్యులు,మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు గారి ఆదేశాలతో మన భట్టిప్రోలు మండల పరిధి లో భట్టిప్రోలు గ్రామంలో బౌద్ధ స్థూపం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలములో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం జరుగు తుందన్నారు. సోమవారం మధ్యాహ్నం గం 3.00 లకు శాసన సభ్యులు ఆనందబాబు గారి చేతుల మీదుగా అన్న క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని సాయిబాబా తెలిపారు. శాసనసభ్యులు ఆనందబాబు గారు పాల్గొనే అన్నా క్యాంటీన్ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాయిబాబా కోరారు.

## కోట శ్రీనివాసరావుకి ఘన నివాళులు -పెన్ పవర్



**పెన్ పవర్, గుంటూరు, జులై: 13**

తన విలక్షణ నటనతో తెలుగు సినీపరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు పొందిన మాజీ శాసనసభ్యులు, కోట శ్రీనివాసరావు కి గుంటూరు పెన్ పవర్, తరుపున నివాళులు అర్పిస్తున్నది. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కోటశ్రీనివాసరావు ఆదివారం తెల్లవారుజామున ఫిలింనగర్ లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు ఆయన అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు మంచి సద్గతి లభించాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని పెన్ పవర్ తరుపున, ఎడిటర్, రిపోర్టర్స్. తెలియజేస్తున్నాం.

## కొత్తపేటలో జనసేన ఆత్మీయ సమావేశం



**చీరాల,పెన్ పవర్,జులై13**

వేటపాలెం మండలం కొత్తపేట లో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. చీరాల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా తన్నీరు ప్రసాద్ నాయకత్వంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. కొత్తపేట పంచాయతీ ఆఫీస్ దగ్గరలో జనసేన పార్టీ ఆఫీస్ ని త్వరలో ప్రారంభిస్తామని జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, వేటపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు మార్కండేయులు, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాసరావు,జనసేన పార్టీ పట్టణ నాయకులు అనుమకొండ కిషోర్, జిల్లా ప్రోగ్రాం కమిటీ నెంబర్ పాలవలస శ్రీనివాస్, అడ్వకేట్ కస్తూరి, కనపర్తి రామారావు, ఆంధ్ర సెంట్రల్ జోన్ కమిటీ మెంబర్ తోట రాజ్ కుమార్, లక్కాకుల నాగేశ్వరరావు, ఎరిచర్ల అశోక్ కుమార్, ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి, ఎం వీరమ్మ, అరుణ, మరియు జనసేన పార్టీ యువత వీర మహిళలు కొత్తపేట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'కంచం పొత్తు, మంచం పొత్తు'... క్లారిటీ ఇచ్చిన తీన్మార్ మల్లన్న!



**హైదరాబాద్ పెన్ పవర్:** తాజాగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసుపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. బీఆరెస్స్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పలువురు కార్యకర్తలు దాడికి దిగారు! కవిత చేస్తున్న బీసీ ఉద్యమాన్ని మల్లన్న తప్పుబడుతూ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో జరిగిన ఘటనపై మల్లన్న రియాక్ట్ అయ్యారు. అవును... తన కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడిపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించారు. ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా... ఎమ్మెల్సీ కవిత, ఆమె కుటుంబం తనపై హత్యాయత్నానికి తెగబడిందని ఆరోపించారు. 'కంచం పొత్తు, మంచం పొత్తు' వ్యాఖ్యలపైనా వివరణ ఇచ్చారు. తాజాగా హైదరాబాద్ లో మీడియాతో ఆయన మాట్లాడారు. తన కార్యాలయంపై జరిగిన దాడిలో తన చేతికి గాయమైందని.. తన గన్ మెన్ నుంచి తుపాకీ లాక్కుని కాల్పులు జరిపేందుకు కవిత అనుచరులు యత్నించారని.. ఈ తరహా దాడులు చేసినంత మాత్రాన బీసీలు, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు తాము చేసే ప్రయత్నం ఇసుమంత కూడా తగ్గదని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. ఇలాంటి పనులకు తాను భయపడనని.. ఈ విషయాన్ని రాసి పెట్టుకోవచ్చని.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాది అంటూ మల్లన్న మండిపడ్డారు. ఈ సందర్భంగా... కేసీఆర్, కేటీఆర్ లపై ఉన్న ఫ్రస్ట్రేషన్ తమపై చూపిస్తామంటే కుదరదని చెప్పిన మల్లన్న... ఇలాంటి దాడులతో మరింత దిగజారి చులకన కావడం తప్ప ఇంకేమీ ఉండదన్నారు. ఈ నేపథ్యంలో కంచం పొత్తు, మంచం పొత్తు అంటే వియ్యం అందుకోవడమని.. తాను ఆ ఉద్దేశ్యంతోనే అన్నానని.. కనీస అవగాహన లేకుండా కవిత కిరాయి రౌడీలను పంపించి దాడి చేయించారని అన్నారు. తాను ఒకవేళ తలదించుకోవాల్సి వస్తే అది బీసీ బిడ్డలవద్దే కానీ.. కల్వకుంట్ల దొరల కాళ్ల దగ్గర కాదని మల్లన్న వ్యాఖ్యానించారు. అసలు.. బీసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై తాము పోరాడుతుంటే మధ్యలో కవితకు ఎందుకు బాధ? అని ప్రశ్నించిన తీన్మార్ మల్లన్న... ఉనికి కోసం అయితే కేసీఆర్ ను అడగాలని సూచించారు.

# ఒక ఊరికని బయలుదేరితో మరో దేశంలో దింపిన పాక్ ఎయిర్ లైన్స్!



**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా బస్సుల్లోనూ, రైళ్లలోనూ నిద్రపోయో, మరిచిపోయో గందరగోళానికి గురైన ప్రయాణికులు ఒక చోట దిగల్సింది పోయి మరోచోట దిగిన ఘటనలు చాలానే ఉంటాయి.. ఈ విషయంలో చాలా మందికి స్వానుభవం కూడా ఉంటుందని అంటారు. అయితే... ఇలాంటి ఘటన విమాన ప్రయాణం విషయంలో జరిగితే ఎలా ఉంటుంది? తాజాగా పాక్ ఎయిర్ లైన్స్ విషయంలో అదే జరిగింది! అవును... ఓ ఊరు వెళ్లాల్సిన ప్రయాణికుడిని, ఇంకో దేశంలోకి తీసుకెళ్లి వదిలేసింది పాక్ ఎయిర్ లైన్స్. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాకిస్థాన్ లో లాహోర్ నుంచి కరాచీకి బయల్దేరాడు షాజహాన్ అనే వ్యక్తి. ఈ సమయంలో స్థానిక ఎయిర్ పోర్టుకు చేరుకొని, దేశీయ విమానాలు ఆగే డొమెస్టిక్ టెర్మినల్ నుంచి లోపలికి ప్రవేశించాడు. కరాచీ వెళుతుందని భావించిన ఓ విమానంలోకి ఎక్కాడు. ఆ సమయలో అతడు లోపలికి వెళుతున్నప్పుడు సిబ్బందికి టికెట్ చూపించాడం, వారు అనుమతించడం.. అతడు లోనికి వెళ్లి కూర్చోవడం అన్నీ టకటకా జరిగిపోయాయి. విమానం ప్రయాణం ప్రారంభించింది. అయితే.. లాహోర్ నుంచి దగ్గరలోనే ఉన్న కరాచీకి 1:45 సమయం పడుతుంది. కానీ.. రెండు గంటలైనా రాకపోయే సరికి అతడికి అనుమానం వచ్చింది. దీంతో.. సిబ్బందిని పిలిచి రెండుగంటలు దాటినా విమానం కరాచీకి ఎందుకు చేరలేదని ప్రశ్నించాడు. దీంతో కంగుతినడం సిబ్బంది వంతైంది. ఆ తర్వాత కాసేపటికి తేరుకొని ప్రయాణికుడిదే తప్పు అని రివర్స్ లో మొదలుపెట్టారు. ఈ సమయంలో.. కనీసం తనను తిరిగి కరాచీకి చేర్చాలని కోరినా... ఆ ప్రాసెస్ కు మూడ్రోజుల సమయం పడుతుందని చెప్పారు. అయితే.. లాహోర్ విమానాశ్రయంలో ఇంటర్నేషనల్ టెర్మినల్ కు మరమ్మతులు నిర్వహిస్తుండటంతో డొమెస్టిక్ టెర్మినల్ వద్దే వాటినీ ఉంచడంతో ఏర్పడిన గందరగోళం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు చెబుతున్నారు. మరోవైపు మరోవైపు ఈ విషయంపై స్పందించిన పౌర విమానయాన శాఖ.. సదరు ప్రైవేటు ఎయిర్ లైన్స్ సంస్థకు భారీగా ఫైన్ విధించింది.

# విమాన ప్రమాద మృత్యుంజయుడు పరిస్థితి ఇప్పుడెలా ఉందో తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** అహ్మదాబాద్ లో జూన్ 12న జరిగిన ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదం అందరినీ ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న 242 మందిలో ఒకే ఒక్క ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ గాయాలతో సజీవంగా బయటపడ్డారు. దీంతో.. ఆయనను మృత్యుంజయుడు అని సంబోధిస్తున్నారు నెటిజన్లు. ఈ సమయంలో ఆయన తాజా పరిస్థితిని కుటుంబ సభ్యులు వివరించారు. అవును... అహ్మదాబాద్ విమాన ప్రమాదం నుంచి అనూహ్యరీతిలో ప్రాణాలతో బయటపడ్డారు మృత్యుంజయుడు విశ్వాస్ కుమార్. ప్రమాదం అనంతరం ఆయన నడుచుకుంటూ అంబులెన్స్ ఎక్కిన దృశ్యాలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇదే సమయంలో.. ఆ విమానంలో ఆయన సీటు నెంబర్ ఏ11 కూడా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పైగా ఇటీవల విమాన టిక్కెట్ల బుక్కింగ్స్ లో ఏ11 సీటుకు డిమాండ్ పెరిగిందని అంటున్నారు. ఆ సంగతి అలా ఉంటే... ఆ ఘోర ప్రమాదం నుంచి బయటపడి మృత్యుంజయుడిగా ఉన్నప్పటికీ.. విశ్వాస్ ఇంకా ఆ భయానక క్షణాలను మరచిపోలేకపోతున్నారని.. ఆయనను ఇప్పటికీ నాటి భయానక క్షణాలు, దృశ్యాలు వెంటాడుతూనే ఉన్నాయని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ప్రధానంగా... ప్రమాద దృశ్యాలతో పాటు ఘటనలో సోదరుడిని కోల్పోవడం వంటి వాటితో విశ్వాస్ మానసికంగా తీవ్రంగా కుంగిపోయాడని తెలిపారు. ఆయన అర్ధరాత్రి సమయంలో నిద్రలోంచి హఠాత్తుగా మెల్కొంటున్నారని.. ఇక తిరిగి నిద్రపోవడం లేదని తెలిపారు. ఇదే సమయంలో.. ఇప్పట్లో మళ్లీ లండన్ కు వెళ్లే ప్రణాళికలు లేవన్నారు. ఇంట్లో వాళ్లతో కూడా సరిగా మాట్లాడటం లేదని.. ఆయన క్షేమం గురించి తెలుసుకునేందుకు విదేశాల్లో నివసిస్తున్న బంధువులు ఫోన్ లు చేస్తున్నా మాట్లాడలేకపోతున్నట్లు వెల్లడించారు. తిరిగి మామూలు మనిషిని చేసేందుకు మానసిక చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు! కాగా... బ్రిటన్ లో నివాసముంటున్న విశ్వాస్ కుమార్.. ఇటీవల గుజరాత్ లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చి, తిరిగి వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన ఆంబులెన్సు ఎక్కారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నాడు వైరల్ అయ్యాయి. ఇదే సమయంలో... విమానం కూలిన వెంటనే అగ్నిగోళం మండుతుండగా, నల్లని పొగ అంతెత్తున చుట్టూ అలుముకోగా.. వాటి పక్కనుంచి విశ్వాస్ కుమార్ నడుచుకుంటూ వచ్చేస్తున్నారు. ఈ వీడియో మరింత సంచలనంగా మారిన సంగతి తెలిసిందే! ఈ క్రమంలో... నాడు శరీరానికి తగిలిన గాయాలు మానినా... మానసికంగా తగిలిన షాక్ నుంచి మాత్రం ఆయన ఇంకా తేరుకోలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

# ఆమంచి చేరేది ఆ పార్టీ గూటికేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రకాశం జిల్లాలో ఆమంచి క్రిష్ణ మోహన్ ఒక కీలక నేతగా ఉన్నారు. ఆయన రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దివంగత మాజీ సీఎం రోశయ్య శిష్యుడిగా రాజకీయాల్లోకి వచ్చిన ఆమంచి క్రిష్ణ మోహన్ బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు. కాంగ్రెస్ తో సుదీర్ఘకాలం అనుబంధం ఆయనకు ఉంది. మధ్యలో తెలుగుదేశం, వైసీపీలలో కూడా ఆయన రాజకీయం చేశారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ లో ఉన్నారు.



షర్మిల పీసీసీ చీఫ్ అయిన తరువాత కాంగ్రెస్ లో చేరిన ఏకైన బలమైన నేత ఎవరైనా ఏపీలో ఉన్నారు అంటే అది ఆమంచి క్రిష్ణ మోహనే అని చెప్పాలి. అంతే కాదు 2024లో పోటీ చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో అత్యధిక ఓట్లు తెచ్చుకున్నదీ ఆయనే కావడం విశేషం. రీసెంట్ గా షర్మిల జిల్లా పర్యటనలో భాగంగా ఒంగోలులో కార్యకర్తల సభ పెడితే దానిని బాగా నిర్వహించిది కూడా క్రిష్ణ మోహనే. కాంగ్రెస్ లో బలమైన నేతగా ఉన్న క్రిష్ణ మోహన్ వచ్చే ఎన్నికల కోసం తీవ్రంగానే ఆలోచన చేస్తున్నారు అని అంటున్నారు. ఆయన 2029 ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ నుంచి పోటీ చేయరు అని అంతా అంటున్నారు. 2024లో అయితే వైసీపీ నుంచి బయటకు వచ్చి అప్పటికే కిటకిటలాడుతున్న కూటమి వైపు వెళ్ళలేక ఆయన కాంగ్రెస్ నుంచి పోటీ చేశారు అని అంటారు. ఇక ఆయన ఇపుడు తన భవిష్యత్తు రాజకీయం గురించి ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. టీడీపీలో చేరేందుకు అవకాశం లేదని అంటున్నారు. దానికి కారణం చీరాల నియోజకవర్గాన్ని ఆయన కోరుకుంటారు. అక్కడ ఆ పార్టీకి సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్నారు. ఇక జనసేనలో చేరవచ్చు కానీ పొత్తులో చీరాల టీడీపీకే పోతుంది అని అంటున్నారు.

దాంతో ఆయనకు తాజాగా వైసీపీలో చోటు చేసుకున్న పరిణామాలు కలసి వస్తున్నాయని అంటున్నారు. చీరాల నుంచి కరణం వెంకటేష్ ని తప్పించి అద్దంకికి వైఎస్ జగన్ షిఫ్ట్ చేశారు. అద్దంకి కూడా కరణం ఫ్యామిలీకి బలమైన స్థావరం. పైగా 2024లో కరణం ఫ్యామిలీకి చీరాల టికెట్ ఇస్తే ఓటమి పాలు అయ్యారు. దాని వల్ల ఆమంచి కృష్ణమోహన్ కూడా పార్టీకి దూరం అయ్యారని పార్టీ భావిస్తోంది. ఇపుడు చీరాల వైసీపీ ఖాళీగా ఉంది. బలమైన నాయకుడు ఆ పార్టీకి కావాలని అంటున్నారు. అదే సమయంలో ఆమంచికి కూడా బలమైన పార్టీ వచ్చే ఎన్నికల కోసం కావాలని అంటున్నారు. జగన్ మీద ఆమంచికి కోపం లేదని అలాగే ఆమంచికి కూడా జగన్ విషయంలో ఏమీ ఫిర్యాదులు లేవని అంటున్నారు. దాంతో రెండు వైపుల నుంచి అవసరాలు ఆమంచిని తిరిగి వైసీపీ గూటి వైపుగా నడిపిస్తాయని అంటున్నారు. దీని కోసం సరైన ముహూర్తమే కుదరాలని అంటున్నారు. బహుశా లోకల్ బాడీ ఎలక్షన్స్ కి ముందు ఆమంచి క్రిష్ణ మోహన్ తిరిగి ఫ్యాన్ పార్టీ నీడకు చేరుకోవచ్చు అని జిల్లాలో ప్రచారం అయితే సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# జగన్ ని పొగిడిన పచ్చ చానల్...ఇదే వైరల్!

**హైదరాబాద్ పెన్ పవర్:** జగన్ జనం క్రేజ్ ఆయన గ్రేట్ ఇలాంటి మాటలు వైసీపీ వారు వందిమాగదులు అంటే మామూలుగా ఉంటుంది. ఆ సౌండ్ కూడా పెద్దగా ఉండదు. కానీ జగన్ అంటే పడని ఆయన పార్టీ పొడగిట్టని ఒక చానల్ వైసీపీ వారి దృష్టిలో పచ్చ చానల్ గా ముద్రపడిన ఒక మీడియా జగన్ ఏ రేంజిలో పొగిడిందో చూస్తే కనుక భూమి దద్దరిల్లిపోయేలా బిగ్ సౌండ్ వస్తుంది. అంతే కాదు టీడీపీ కూటమికి బహుశా షాక్ తినే పరిస్థితి వస్తుందేమో అంటున్నారు. మన గురించి మన వారు కాదు అవతల వారు పొగిడితే ఆ కిక్కే వేరు దానికి వచ్చే లెక్కే వేరు అని అంటారు. ఇపుడు సరిగ్గా అదే జరుగుతోంది. జగన్ గురించి ఒక పచ్చ చానల్ రాసిన తనదైన విశ్లేషణ కూటమిలో అతి పెద్ద చర్చకు దారి తీస్తూంటే వైసీపీ వర్గాలు అయితే పండుగే చేసుకుంటున్నాయి. జగన్ కి ఏముంది జస్ట్ పదకొండు సీట్లే కదా అని లైట్ తీసుకోకూడదన్నట్లుగా ఒక హెచ్చరికగా కూడా ఈ విశ్లేషణ ఉంటే ఉండొచ్చు. కానీ అందులో జగన్ ని మామూలుగా అనుకోవద్దు ఆయన వ్యూహాలు ఎత్తుగడలు వేరే లెవెల్ అని పొగడకుండానే పొగడడం చూసిన వారు మాత్రం ఏమిటి ఇది అనుకోవాల్సిందే. ఒక రాజకీయ నాయకుడిగా జగన్ ది పదిహేనేళ్ళ ప్రస్థానం. అందులో ఆయన పాదయాత్రలని మరో యాత్రలను జనం మధ్యలో 2019 దాకా తిరిగారు. ఇక ఓటమి తరువాత కేవలం ఏడాది మాత్రమే అయింది. జగన్ రోడ్ల మీదకు వస్తూంటే జనాలు పోలోమని వెంటపడడం ఏ రకమైన సంకేతం అని సదరు పచ్చ చానల్ ప్రశ్నిస్తోంది. ఒక సినీ స్టార్ కి ఉండే క్రేజ్ జగన్ కి ఉందని చెప్పకనే చెబుతోంది. అంతే కాదు అయిదేళ్ల టీడీపీ ప్రతిపక్ష పాత్రను వైసీపీతో పోల్చుతూ అబ్బే ఆ రోజులలో టీడీపీ కోలుకోవడానికి కనీసంగా మూడు నాలుగేళ్ళు పట్టిందని దెప్పిపొడుస్తోంది. పైగా 2024 ఎన్నికల వేళ కూటమి కట్టి అధికారం దక్కుతుందన్న సంకేతాలను ఇస్తూన్నా చంద్రబాబు సభలకు వచ్చిన జనాలతో పోలిస్తే ఈ రోజున తొలి ఏడాది కూటమి పాలన ముగిసిన తరువాత జగన్ సభలకు వస్తున్న జనాలే ఎక్కువ అని అంటోంది.

జగన్ భయం అనే పెట్టుబడితో అధికార కూటమిని కట్టడి చేస్తున్నారని కూడా చప్పడమూ విశేషమే. జగన్ పర్యటించే చోట్ల ఆయా జిల్లాలకు చెందిన కూటమి మంత్రులు ఎమ్మెల్యేలు



ఆయన మీద విమర్శలు చేయలేకపోతున్నారు అంటే ఇది ఏ రకమైన భయం అని కూడా ప్రశ్నిస్తున్నారు. మరో వైపు చూస్తే జగన్ హయాంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ టీడీపీ నేతల మీద వేధింపులు ఉండేవని, అలా వారు బయటకు రావడానికే భయపడ్డారని కానీ ఇపుడు వైసీపీ వారు అలా లేరని మేమే మళ్ళీ అధికారంలోకి వస్తున్నామని వారు చెబుతున్న మాటలు చేస్తున్న ప్రకటనలతో కూటమిలో సైతం ఒక రకమైన భావన ఏర్పడినట్లుగా కనిపిస్తోంది అని అంటున్నారు.

జగన్ మళ్ళీ వస్తారేమో అన్న భావనతో అధికార యంత్రాంగం కూడా చురుకుగా పనిచేయడం లేదని సదరు చానల్ ఆక్షేపించింది. అంతే కాదు కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదని మెతక ప్రభుత్వం అన్న భావన జనంలోకి వెళ్తోంది అని చెబుతోంది. ఇక చంద్రబాబుకు కూటమి ప్రభుత్వం మీద పట్టు లేకుండా పోయింది అని కూడా నిశితమైన విమర్శలే చేసింది. రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వమా లేక జగన్ ప్రభుత్వమా అన్నది టీడీపీ కార్యకర్తలే ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది అని అంటోంది. ప్రత్యర్ధి పక్షాన్ని భయపెట్టడంలో జగన్ విజయవంతం అయ్యారని కూడా మెచ్చుకోలు మాటలు చెబుతోంది. యావత్తు టీడీపీకి పిరికితనం ఆవహించింది అని కూడా నిందలేస్తోంది.

మరో వైపు కూటమి నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎవరూ కార్యకర్తల బాధలను పట్టించుకోవడం లేదని ఘాటైన విమర్శలే చేసింది. నిజంగా జగన్ బలపడ్డారా అని కూటమి నేతలు ఆరా తీసే పరిస్థితి వచ్చిందంటే జగన్ చూపిస్తున్న భయం ఏ రేంజిలో ఉందో అర్ధం చేసుకోవాలని అంటోంది. ఈ రోజున జగన్ కి వ్యతిరేకంగా ప్రకటనలు చేయడానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదని పేర్కొంటోంది. ఇక జగన్ ని నిలువరించే విషయంలో టీడీపీ కూటమి పూర్తిగా విఫలం అయింది అని కూడా విమర్శించారు. జగన్ అధికారంలో ఉన్నపుడు ఒక ఉద్యమాన్ని కూడా చేయడానికి టీడీపీ వారు భయపడితే ఇపుడు ఏడాది అయినా తిరక్కముందే మేము అధికారంలోకి వస్తే అందరికీ సినిమా చూపిస్తామన్న స్థాయిలో వైసీపీకి రావడం అంటే ఆలోచించాల్సిందే అన్నది పచ్చ చానల్ ఉవాచ. ఇలా జగన్ గురించి అన్నీ పాజిటివ్ గా రాస్తూ ఆయన పెడుతున్న భయాన్ని పిరికిగా టీడీపీ భరిస్తోందని ఆక్షేపించడం అంటే ఇది వైసీపీ శ్రేణులకు ఆనందపరచే విశ్లేషణగానే చూస్తున్నారు. దీంతో సోషల్ మీడియాలో ఎన్నడూ లేనిది పచ్చ చానల్ నుంచి వచ్చిన ఈ రాజకీయ వ్యాఖ్యానాన్ని వైసీపీ వారే పోస్టు చేస్తూ తెగ వైరల్ చేస్తున్నారు అదే సమయంలో దటీజ్ జగన్ అని వైసీపీ యూట్యూబర్లు కూడా లెక్కకు మిక్కిలిగా పోస్టులు చేసి వదులుతున్నారు. మీరు పిరికివారు అని మీ ఇంటి పత్రిక మీ నట్టించి చానలే చెప్పిందిగా అంటూ రెట్టిస్తున్నారు. ఈ మొత్తం పరిణామాల నేపథ్యంలో చూస్తే టీడీపీ కూటమికి ఈ వ్యాఖ్యానాలు ఏ మాత్రం మింగుడు పడడం లేదు అంటున్నారు అదే సమయంలో వైసీపీ ఫుల్ జోష్ లో ఉంది. ఇంతకీ ఈ రాజకీయ విశ్లేషణ రాసింది సదరు పచ్చ చానలేనా అన్నంతగా ఇది ఉందంటే తమాషా మామూలుగా లేనట్లే.

# జమిలి ఎన్నికలు జరిగేనా......ఆర్ఎస్ఎస్ ప్రభావమెంత ?




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో జమిలి ఎన్నికలు అంటూ ఇటీవల కాలంలో భారీగా ప్రచారం సాగుతోంది. కేంద్రం తీసుకున్న నిర్ణయానికి సుప్రీంకోర్టు కూడా ఆమోదం తెలపడంతో ఇంకేముంది జమిలి జోరుగా వచ్చేస్తోంది అని అనుకున్నారు. ఈ నెల 21 నుంచి జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో జమిలి బిల్లుని ప్రవేశపెట్టి ఆమోదించుకుంటారు అని కూడా ప్రచారం సాగింది. అయితే ఇపుడు చూస్తే ఒక్కసారిగా సీన్ మారుతోందా అన్న చర్చ సాగుతోంది. జమిలి ఎన్నికలు నిజంగా జరిగితే 2027 చివరిలో కానీ జరిగేట్టుగా లేదు. అంత టైట్ గా పొజిషన్ ఉంది. పైగా జనాభా గణన, కులగణన పూర్తి కావాలి. వాటి నివేదికలు రావాలి. ఇక పార్లమెంట్ సీట్లలో డీలిమిటేషన్ జరగాలి. ఇవన్నీ పూర్తి అయ్యేసరికి 2027 పూర్తి అవుతుందని అంటున్నారు. ఇక మిగిలింది 2028. ఒకే ఒక ఏడాది అన్న మాట. మరి ఇంతలా ఆత్రపడినా ముందస్తు ఎన్నికల కోసం తాపత్రయం తప్ప మరేమీ కాదని దానికి బదులు షెడ్యూల్ ప్రకారం 2029లో ఎన్నికలకు వెళ్తే అయిదేళ్ళ పాటు అధికారంలో ఉండొచ్చు కదా అన్న చర్చ సాగుతోందిట. మరో వైపు చూస్తే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తాజాగా జరిగిన ఒక సభలో మాట్లాడుతూ 75 ఏళ్ళు నిండిన వారు రాజకీయాల నుంచి తప్పుకుంటే మేలు అన్న మాట వాడారు. అది నేరుగా ప్రధాని మోడీకే తగులుతుందని అంటున్నారు. మరో రెండు నెలలలో ఆయన 75 ఏళ్ళు పూర్తి చేసుకోబోతున్నారు. అయితే ఆయన ఇప్పటికే ప్రధానిగా ఉన్నారు కాబట్టి మధ్యలో ఆయన తప్పుకోవడం జరగదని అంటున్నారు. ఏది జరిగినా వచ్చే ఎన్నికల తరువాతనే అని అంటున్నారు. అయితే ఆ వచ్చే ఎన్నికలు ఎంత ముందుగా వస్తే అంత ముందుగా మోడీ మాజీ ప్రధాని అవుతారా అన్న చర్చ కూడా సమాంతరంగా వస్తోంది. పైగా మోడీ పక్కకు తప్పుకుంటే ప్రధాని పీఠం ఎక్కేందుకు బీజేపీలో చాలా మంది పోటీలో ఉన్నారని ప్రచారం సాగుతోంది. ఎటూ ఆర్ఎస్ఎస్ మనసులో మాట ఏంటో తెలిసింది కాబట్టి చాలా మంది బాహాటం అవుతారని కూడా అంటున్నారు. దాంతో జమిలి ఎన్నికలు అని ఏణ్ణర్ధం ముందే పదవిని మోడీ వదిలేసుకుంటారా లేక 2029లో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు పెట్టి మంచి మెజారిటీతో గెలిచి మరో సారి తానే పీఎం గా ఉంటారా అన్నదే ఇపుడు చర్చగా ఉందిట. ఏది ఏమైనా జమిలి ఎన్నికలు జరుగుతాయా లేదా అన్నది ఒక చర్చ. దాని మీద సాధ్యాసాధ్యాల గురించే అంతా ఆలోచిస్తున్న క్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యల ప్రభావం కూడా పడుతోంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో ఈ ప్రచారాలలో నిజాలు ఏమిటో.

# కోహ్లీలా నటించడం మానుకో.. గిల్‌పై ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మూడో రోజు గ్రౌండ్ లో చేసిన పనిపై ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ జోనాథన్ ట్రాట్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. అతను గిల్ దూకుడు శైలిని విరాట్ కోహ్లీ శైలితో పోల్చాడు. లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ లో మూడో రోజు ఆట చివర్లో హై డ్రామా చోటు చేసుకుంది. శనివారం (జూలై 12) ఆట ముగియడానికి 10 నిమిషాలు మిగిలి ఉన్న దశలో జస్ప్రీత్ బుమ్రా తొలి ఓవర్ వేయడానికి వచ్చాడు. ఈ ఓవర్ మూడో బంతిని ఎదుర్కొనే ముందు జాక్ క్రాలీ పదే పదే బుమ్రా బౌలింగ్ ఆడకుండా పక్కకి వెళ్ళిపోయాడు. దీంతో టీమిండియా ప్లేయర్స్ అసహనానికి గురయ్యారు.

కెప్టెన్ శుభమాన్ గిల్ ఇంగ్లాండ్ కావాలనే సమయం వృధా చేస్తుందని భావించాడు. ఇంగ్లాండ్ ఓపెనర్ క్రాలీ దగ్గరకు వెళ్లి వేలు చూపిస్తూ మాట్లాడాడు. గిల్ చేసిన పని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ జోనాథన్ ట్రాట్ కు నచ్చలేదు. టీమిండియాపై కెప్టెన్ పై విమర్శలు గుప్పించాడు. ట్రాట్ జియోహాట్‌స్టార్‌లో మాట్లాడుతూ.. "శుబ్‌మాన్ గిల్ నటన నాకు నచ్చలేదు. కెప్టెన్‌గా మీరు టోన్ పెద్దది చేసి మాట్లాడారు. మీరు ఒక కెప్టెన్ గా ప్రత్యర్థి ప్లేయర్ పై వేలు చూపించి మాట్లాడడం మునుపటి కెప్టెన్ ను గుర్తు చేస్తుంది. పోటీతత్వం టెస్ట్ క్రికెట్‌లో భాగమే అయినప్పటికీ, దానికి ఒక పరిమితి ఉంటుంది". అని ఈ ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ గిల్ పై తన అసహనాన్ని వ్యక్తం చేశాడు.

145/3 ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజు ఆట కొనసాగించిన ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 119.2 ఓవర్లలో 387 రన్స్‌కే ఆలౌటైంది. తర్వాత రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లండ్ ఆట ముగిసే టైమ్‌కు 1 ఓవర్ ఆడి 2/0 స్కోరు చేసింది. క్రాలీ (2 బ్యాటింగ్), డకెట్ (0 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. నాలుగో రోజు ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ రెండు వికెట్లు కోల్పోయింది. బెన్ డకెట్, పోప్ స్వల్ప స్కోర్లకే పెవిలియన్ కు చేరారు. ఈ రెండు వికెట్లను సిరాజ్ తీసుకున్నాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్ 13 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 48 పరుగులుచేసింది. క్రీజ్ లో క్రాలీ (22), రూట్ (1) ఉన్నారు.

# కెప్టెన్ వికెట్ అంటే ఇది: నితీష్‌తో గిల్ సూపర్ ప్లాన్ అదుర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా పట్టు సంపాదించింది. నాలుగో రోజు ఆటలో భాగంగా చక చక మూడు వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ ను కష్టాల్లోకి నెట్టింది. నాలుగో రోజు నితీష్ కుమార్ రెడ్డి తీసిన వికెట్ హైలెట్ గా మారుతుంది. గిల్ కెప్టెన్సీ, నితీష్ సూపర్ బాల్ కారణంగా ఈ వికెట్ వచ్చింది. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో గిల్ ఆశ్చర్యకరంగా ఆకాష్ దీప్ కంటే నితీష్ ను ముందుగా బౌలింగ్ కు తీసుకొచ్చాడు. అంతేకాదు వికెట్ కీపర్ ను ముందుకు తీసుకొని వచ్చి నితీష్ చేత బౌలింగ్ చేయించాడు. గిల్ చేసిన ఈ ప్రయోగం ఫలించింది. 15 ఓవర్ ఐదో బంతికి నితీష్ రెడ్డి బాల్ ను ఆడబోయిన క్రాలీ (22) గాలిలో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఈ సిరీస్‌లో కొన్ని క్యాచ్‌లను వదిలివేసిన జైస్వాల్.. ఈ సారి ఎలాంటి తప్పు చేయకుండా అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. క్రాలీని ఒత్తిడిలో పడేసిన గిల్.. చివరకు వికెట్ తీసి సక్సెస్ అయ్యాడు. దీంతో ఇంగ్లాండ్ 50 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోయింది. వికెట్ నష్టపోకుండా 2 పరుగులతో నాలుగో రోజు ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ అంతకముందు బెన్ డకెట్, పోప్ వికెట్లను కోల్పోయింది. ఈ రెండు వికెట్లను సిరాజ్ తీసుకున్నాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్ 19 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 61 పరుగులుచేసింది. క్రీజ్ లో బ్రూక్ (5), రూట్ (11) ఉన్నారు. భారత బౌలర్లలో సిరాజ్ రెండు నితీష్ కుమార్ తలో వికెట్ తీసుకున్నారు. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ 387 పరుగులు చేయగా.. ఆతర్వాత ఇండియా కూడా సరిగ్గా 387 పరుగులు చేసింది.

# ఆటను ఆస్వాదించా.. పంత్‌లా షాట్లు కొట్టాలనుంది: కేఎల్ రాహుల్



**హైదరాబాద్ పెన్ పవర్:** లార్డ్స్ మైదానంలో సెంచరీ చేయడమనేది ప్రతి క్రికెటర్ కల. భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (%ఖూ =ఖుష్టబశ్రీ%) ఈ స్టేడియంలో రెండు సెంచరీలు నమోదు చేయడం విశేషం. దిలీప్ వెంగ్‌సర్కార్ (3) తర్వాత ఎక్కువ సెంచరీలు చేసిన టీమ్‌ఇండియా బ్యాటర్‌గా కేఎల్ నిలిచాడు. చివరిగా 2021లో శతకం బాదాడు. ఇప్పుడు ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో కేఎల్ రాహుల్ (100) సెంచరీ చేసి జట్టును ఆదుకున్నాడు. ఈ సందర్భంగా 'ఆనర్స్' బోర్డులో తన పేరును మరోసారి లిఖించుకున్నాడు. అయితే, తాను రిషభ్ పంత్‌తో బ్యాటింగ్ చేయడాన్ని బాగా ఆస్వాదించినట్లు కేఎల్ వెల్లడించాడు. ఎలాగైనా అతడిలా షాట్లు కొట్టాలని ఉందని మనసులో మాట బయటపెట్టాడు. పంత్‌తో కలిసి నాలుగో వికెట్‌కు కేఎల్ 141 పరుగులు జోడించాడు. "మా ఇద్దరిలో కొన్ని సారూప్యతలు ఉన్నాయి. ఆట పట్ల ప్రేమ ఉంది. బ్యాటింగ్ చేయడం మా ఇద్దరికి చాలా ఇష్టం. క్లిష్ట సమయాల్లో నాణ్యమైన ప్రదర్శన చేయాలని భావిస్తాం. గత కొన్నేళ్లుగా పంత్‌తో కలిసి విలువైన భాగస్వామ్యాలను నమోదు చేశా. అతడితో బ్యాటింగ్ చేయడాన్ని ఆస్వాదిస్తా. పంత్ ఆడుతున్నప్పుడు ఎలా బ్యాటింగ్ చేస్తున్నాడో నిశితంగా గమనిస్తూ ఉంటా. నేను కూడా అలా ఆడాలని కోరుకుంటా. మ్యాచులు లేనప్పుడు అలాంటి షాట్లను కొట్టాలని కలలు కంటా. క్రికెట్ గురించి మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకుంటూనే ఉంటాం" అని కేఎల్ వెల్లడించాడు. టెస్టుల్లో రిషభ్ పంత్ తనదైన శైలిలో హిట్టింగ్ చేస్తాడు. అతడి డిఫెన్స్‌ను ఛేదించడం కూడా ప్రత్యర్థి బౌలర్లకు చాలా కష్టమే. ఎప్పుడు అగ్రెసివ్‌గా ఆడతాడో అంచనా వేయలేరు.

"పంత్ రనౌట్ కావడం బాధించింది. అంతకుముందే మేమిద్దరం మాట్లాడుకున్నాం. లంచ్ బ్రేక్ లోపే సెంచరీ పూర్తి చేస్తానని చెప్పా. బషీర్ బౌలింగ్‌లో షాట్ కొట్టా. అది ఫీల్డర్ దగ్గరకే వెళ్లింది. ఆ తర్వాత సింగిల్ తీసి ఇచ్చా. అయితే, స్ట్రైక్‌ను రొటేట్ చేసే ఉద్దేశంతో పంత్ పరుగు ప్రయత్నించాడు. అనూహ్యంగా రనౌట్ రూపంలో పెవిలియన్ చేరాడు. ఇది మా ఇద్దరికి తీవ్ర నిరుత్సాహం మిగిల్చింది. అయితే, ఎవరూ కావాలనే వికెట్‌ను సమర్పించాలని అనుకోరు" అని కేఎల్ అన్నాడు.

**క్రాలీ విషయంలో..**

"మైదానంలో జరిగిందంటే ఆటలో భాగమే. ఓపెనింగ్ బ్యాటర్ల కోణంలో నేను విషయాన్ని అర్థం చేసుకోగలను. నాకు తెలుసు.. అలాగే అక్కడ జరిగిందేంటో ప్రతి ఒక్కరికీ తెలుసు. క్రాలీ నాలుగో రోజు ఉదయం బాగానే ఆడతాడని అనుకుంటున్నా" అని కేఎల్ పేర్కొన్నాడు. మూడో రోజు ఆట చివర్లో క్రాలీ సమయం వృథా చేయడంపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే.

# సీనియర్ల దారిలోనే రష్మిక?

నటాసా స్టాంకోవిక్ క్యాజువల్ డెనిమ్ స్టైల్‌లో మెరిసింది






అనుక్రీతి వాస్ అద్భుతమైన రెడ్ బ్లేజర్ లుక్‌లో మెరుస్తోంది



కిరిక్ పార్టీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రష్మిక ఆ తర్వాత ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. మొదటి సినిమాతోనే హిట్ అందుకున్న రష్మిక గీతా గోవిందం సినిమా తర్వాత స్టార్ హీరోలందరితో సినిమాలు చేసి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మారారు. కన్నడ నటిగా జర్నీని మొదలుపెట్టిన రష్మిక ఇప్పుడు నేషనల్ క్రష్ గా ఓ వెలుగు వెలుగుతున్నారు.కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, హిందీ భాషల్లో కూడా సినిమాలు చేసి అన్ని భాషల్లోనూ తన సత్తా చాటుతున్న రష్మిక గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ క్రేజీ వార్త వినిపిస్తోంది. అల్లు అర్జున్- అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమాలో రష్మిక నటిస్తున్నారని అంటున్నారు. అయితే ఇదేమీ క్రేజీ న్యూస్ కాదు, రష్మిక ఆ సినిమాలో నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ లో కనిపించనున్నారని వార్తలొస్తున్నాయి.ఆల్రెడీ దాని కోసం లాస్ ఏంజెల్స్ లో లుక్ టెస్ట్ కూడా పూర్తవడంతో అల్లు అర్జున్ అట్లీ ప్రాజెక్టులో రష్మిక భాగం కావడం కన్ఫర్మ్ అని అందరూ భావిస్తున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి ఛాలెంజెస్ ను స్వీకరిస్తూ వస్తున్న రష్మిక ఈసారి చాలా పెద్ద డెసిషనే తీసుకున్నారు. రష్మిక కెరీర్ మొదటి నుంచి కూడా కథ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ వచ్చారు.అయితే తన పాత్రకు ప్రాధాన్యం ఉండటంతో పాటూ, కమర్షియల్ సినిమాల్లో డ్యాన్సులు, స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆడియన్స్ ను ఆకట్టుకోవడం లాంటివి చేసిన రష్మిక పుష్ప, ఛావా, యానిమల్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద మంచి మార్కెట్ ను పెంచుకున్నారు. అయితే రష్మికను అందరి హీరోయిన్ల నుంచి భిన్నంగా ఉంచింది మాత్రం ఆమె స్క్రిప్ట్ సెలక్షనే. రష్మిక నచ్చనివాళ్లు ఆమెను ట్రోల్ చేసినా ఆమె మాత్రం ఎప్పటికప్పుడు తాను నటించిన సినిమాలతో ఆడియన్స్ కు హిట్స్ అందిస్తూనే ఉన్నారు.

ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రష్మిక హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేస్తున్నారు. ఒకప్పుడు సౌందర్య, మీనా, రమ్యకృష్ణ లాంటి హీరోయిన్లు ఓ వైపు గ్లామర్ హీరోయిన్లుగా నటిస్తూనే మరోవైపు నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్లు చేసి ఆడియన్స్ ను ఆకట్టుకున్నట్టు ఇప్పుడు రష్మిక కూడా వారి దారిలోనే వెళ్తూ కొత్తగా ట్రై చేయాలని చూస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతానికైతే ఈ విషయంలో ఎలాంటి అధికారిక ప్రకటన వచ్చింది లేదు. కానీ ఒకవేళ రష్మిక అల్లు అర్జున్ అట్లీ మూవీ చేస్తే మాత్రం ఆ సినిమా తర్వాత రష్మిక కెరీర్ కు ఇక ఇప్పట్లో తిరుగనేదే ఉండదు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com